## గోదావరిలో బోటు బ్రేక్..



14లో

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

సోమవారం 15, జూన్ 2026 | 16 పేజీలు



# మైనింగ్ అధికారులు నోరు విప్పరా !?

2లో

అశ్వారావుపేటప్రభాతవార్త : మండలంలోని ఖమ్మంపాడు వాగుకు ఆనుకుని సాగుతున్న "ఫెల్డ్సర్" మైనింగ్ వ్యవహారంలో సంబంధిత శాఖ పాటిస్తున్న మౌనం అనుమానాలను మరింత పెంచుతున్నది. స్థానిక గిరిజన మహిళ పేరుతో జారీచేయబడ్డ 20 ఏళ్ళ మైనింగ్ లీజు మాటెలా ఉన్నా.,తెరవెనుక బడాబాబులుండటం సర్వసాధారణం. ఈమాట ఇక్కడే ఇప్పుడే ఎందుకు చెబుతున్నామంటే.,అంత స్థాయిలో ఉన్నవారు., రూ.కోట్ల టర్నోవర్ తిప్పుతున్నవారూ.,అన్నీ తెలిసిన వారూ., ఈ బడాబాబులు. కాబట్టి ఏజన్సీలో మైనింగ్ చేసేందుకు ఎన్ని అనుమతులు కావాలో వీళ్లకి తెలియకుండా ఉండదు. అందువల్ల "ఇసి" అలానే చెల్లుబడి కాని సబ్‌లీజ్ లూ వగైరా విషయాలన్నింటిలోనూ ఈ పెద్దమనుషులు ఎక్కడా నిబంధనలను అతిక్రమించే అవకాశం ఉండదని చెప్పడానికే. అదేవిధంగా గనిలో పేలుడు పదార్థాల వినియోగాన్ని అసలు అనుమతించడంలేదని కూడా నిర్వాహకులు ప్రభాతవార్తకు చెప్పారు.

- "ఫెల్డ్‌స్పర్" ఖనిజ తవ్వకాల గుట్టు చెప్పండి
- పర్యావరణ అనుమతుల సంగతేంది
- తవ్వకాల ప్లాన్ లో ఉన్న సర్వేనెంబర్లేమి
- ఆర్థిక లావాదేవీలు లీజ్‌హోల్డర్ ఖాతాలోనేనా
- ఏజన్సీలో సబ్‌లీజ్ చట్టవిరుద్ధం కాదా
- "సమత" కేసులో సుప్రీంకోర్టు తీర్పు చదవండి
- వాగుకు ఆనుకుని అనుమతులెలా ఇస్తారు
- తాము బ్లాస్టింగ్ చేయడంలేదంటున్న నిర్వాహకులు
- లేకపోతే మెటీరియల్ బయటికి రాదంటున్న నిపుణులు

యంత్రాంగం
పెదవి విప్పి
తీరాలి

### దుమ్ముగూడెం మండలంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం

# ఏజెన్సీకే తలమానికం




- ఏజెన్సీలోని విద్యార్థులకు ఈ పాఠశాల వరం
- పెద్ద నల్లబల్లి  చిన్న బండిరేవు మధ్య పాఠశాల నిర్మాణం

2 లో

దుమ్ముగూడెం  ప్రభాతవార్త : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం లోని దుమ్ముగూడెం మండలం పెద్ద నల్లబల్లి గ్రామ సమీపంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం ఏజెన్సీకే తలమానికంగా మారనుంది రాష్ట్ర ప్రభుత్వ నిధులతో సుమారు 200 కోట్ల రూపాయల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులు జరుగుతున్నాయి మే నెల రెండవ తేదీన రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు

### రూ. కోటి పైగా విలువ చేసే..
## 201 కేజీల గంజాయి పట్టివేత



## మైనింగ్ అధికారులు

# నోరు విప్పరా !?

“ఫెల్డ్‌స్పర్” ఖనిజ తవ్వకాల గుట్టు చెప్పండి

పర్యావరణ అనుమతుల సంగతేంది

తవ్వకాల ప్లాన్ లో ఉన్న సర్వేనెంబర్లేమి

ఆర్థిక లావాదేవీలు లీజ్‌హోల్డర్ ఖాతాలోనేనా

ఏజన్సీలో సబ్‌లీజ్ చట్టవిరుద్ధం కాదా

“సమత” కేసులో సుప్రీంకోర్టు తీర్పు చదవండి

వాగుకు ఆనుకుని అనుమతులెలా ఇస్తారు

తాము బ్లాస్టింగ్ చేయడంలేదంటున్న నిర్వాహకులు

లేకపోతే మెటీరియల్ బయటికి రాదంటున్న నిపుణులు

యంత్రాంగం పెదవి విప్పి తీరాలి

**అశ్వారావుపేట/ప్రభాతవార్త :** మండలంలోని ఖమ్మంపాడు వాగుకు ఆనుకుని సాగుతున్న “ఫెల్స్పర్” మైనింగ్ వ్యవహారంలో సంబంధిత శాఖ పాటిస్తున్న మౌనం అనుమానాలను మరింత పెంచుతున్నది. స్థానిక గిరిజన మహిళ పేరుతో జారీచేయబడ్డ 20 ఏళ్ళ మైనింగ్ లీజు మాటెలా ఉన్నా.,తెరవెనుక బడాబాబులుండటం సర్వసాధారణం. ఈమాట ఇక్కడే ఇప్పుడే ఎందుకు చెబుతున్నామంటే.,అంత స్థాయిలో ఉన్నవారు.,రూ.కోట్ల టర్నోవర్ తిప్పుతున్నవారూ.,అన్నీ తెలిసిన వారూ.,ఈ బడాబాబులు. కాబట్టి ఏజన్సీలో మైనింగ్ చేసేందుకు ఎన్ని అనుమతులు కావాలో వీళ్లకి తెలియకుండా ఉండదు. అందువల్ల “ఇసి” అలానే చెల్లుబడి కాని సబ్‌లీజ్ లూ వగైరా విషయాలన్నింటిలోనూ ఈ పెద్దమనుషులు ఎక్కడా నిబంధనలను అతిక్రమించే అవకాశం ఉండదని చెప్పడానికే. అదేవిధంగా గనిలో పేలుడు పదార్థాల వినియోగాన్ని అసలు అనుమతించడంలేదని కూడా నిర్వాహకులు ప్రభాతవార్తకు చెప్పారు. ఐతే అంతా బాగానే ఉన్నా.,మైనింగ్ ఎడి జారీచేసిన ప్రొసీడింగ్ రిఫరెన్స్‌లో ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ ప్రస్తావనే లేకపోవడంతో ఇది రాష్ట్రవ్యాప్త చర్చకు తెరలేపింది. నిజానికి ఈ మైనింగ్‌లో ఈ తంతే ప్రధానం. మరి దాన్ని ప్రస్తావించలేదంటే అనుమతి ఉన్నాట్లా లేనట్లా అని ఆదివారం నాటి సంచికలో అనుమానాల్ని వ్యక్తం చేయడం జరిగింది. ఐతే సంబంధిత అధికారులెవరూ స్పందించలేదు. ఇసి క్లియరెన్స్ ఉన్నదని గానీ లేదని గానీ.,లేదా మీరు రాసిన వార్త నిజం కాదని కానీ చెప్పలేదు. పైగా ఖమ్మంపాడు వాగుకి దక్షిణంగా ఆనుకుని ఈ భారీ తవ్వకాలు సాగుతున్నాయి. ఒకవేళ ఏదేని అధికారిక గిరిజన సహకార సంఘాల వారు మైనింగ్ చేయాలన్నా వాటర్‌బాడీస్‌కి ఆనుకుని మైనింగ్ చేయడం నిషిద్ధమని మినిస్ట్రీఆఫ్ ఎన్విరాన్‌మెంట్ ఫారెస్ట్ అండ్ క్లయిమేట్ ఛేంజ్ (ఎంఓఈఎఫ్అండ్‌సిసి) చాలా స్పష్టంగా చెప్పింది. అందువల్ల ఇప్పుడెక్కడైతే మైనింగ్ జరుగుతున్నదో అక్కడ ఖచ్చితంగా ఎన్విరాన్‌మెంట్ నుంచి అనుమతులు రావాలంటే చాలా కష్టం. ఇలాంటి పరిస్థితుల్లో ఈ అనుమానాలను నివృత్తి చేయాల్సింది కేవలం కొత్తగూడెం మైనింగ్ ఎడి మాత్రమే. అలానే వాగుకి ఆనుకుని మైనింగ్ జరుగుతున్నందున అసలు ఈ తవ్వకాలకు అనుమతులున్న ప్రదేశం అసలు ఇదేనా ఇంకోచోటేమైనా ఉన్నదా.,మైనింగ్ ప్లాన్‌లో ఏమున్నది అనేది కూడా ఆ మైనింగ్ శాఖవారే చెప్పాలి. ఇలాంటి ఇంకెన్నో సందేహాలు చాలా కనిపిస్తున్నాయి. అన్నింటినీ వారే నివృత్తి చేయాలి. కానీ కనీసం మాట్లాడటం లేదు. అందువల్ల ఇదంతా అక్రమమంటూ ఆరోపణలు రావడం సహజం. ఈ మైనింగ్‌కు అవసరమైన సమస్త అనుమతులు మావద్ద ఉన్నాయి.,మేము ఎవరికీ భయపడే పనిలేదంటున్నారు నిర్వాహకులు. ఇందంతా నిజమే కావచ్చు.,కానీ ధృవీకరించాల్సింది ప్రభుత్వం.

### సబ్‌లీజ్ చట్టబద్ధమేనా

తవ్వకాల నిర్వాహకులొకరు ఫోన్ సంభాషణప్పుడు ప్రభాతవార్తతో ఓ మాట అన్నారు. లీజు గిరిజన మహిళ పేరుతో ఉన్నప్పటికీ.,ఆర్థిక లావాదేవీల సందర్భంగా ఇతరులకు సబ్‌లీజ్ రాయించుకుని.,అసలు లీజ్‌హోల్డర్ బ్యాంకు ఖాతాలో కాకుండా ఇతరత్రా ఆర్థిక లావాదేవీలు నెరుపుకునే సావకాశం ఉన్నదని చెప్పారు. అసలు ఇదెలా సాధ్యమో తెలియదు. ఎందుకంటే “సమత వర్సెస్ స్టేటాఫ్ ఆంధ్రప్రదేశ్” కేసులో సుప్రీంకోర్ట్ ఈ అంశంగురించి చాలా వివరంగా చెప్పింది. ఎట్టిపరిస్థితుల్లోనూ ఇలాంటి సబ్‌లీజ్‌లు ఏజన్సీలో చెల్లవని తేల్చేశారు. బహుశా ఈ సబ్‌లీజ్ కూడా గిరిజనుడికి ఇచ్చారని అనుకున్నా.,ఆర్థిక లావాదేవీలు లీజ్‌హోల్డర్ ఖాతాలో కనిపించాలి. ఎప్పటికప్పుడు నిర్వాహకులు మైనింగ్ వారికి సమర్పించాల్సిన ఆడిట్ నివేదికలు చూస్తే తప్ప నిజం తెలియదు.

### షీట్‌ఫార్మేషన్ ప్రాజెక్ట్‌కి ప్రమాదమా

ఈ అంశానికి సంబంధించి జియలాజికల్ నిపుణులు చెబుతున్నదాని ప్రకారం ఈ ఖమ్మం పాడు “షీట్‌ఫార్మేషన్” లో ఉన్నట్లు సమాచారం. ఈ భూగర్భ అంతర్నిర్మాణం లో ఈవిధంగా ఏక బల్లపరుపు ఫలకాలు ఎంత దూరం విస్తరించి ఉంటాయో చెప్పడం కష్టం. కాబట్టి వాటర్‌బాడీస్‌కి సమీప ప్రాంతాల్లో ఎక్కడ ఈ ప్లేట్‌ని ధ్వంసం చేసినా(వీన్) కూడా అది ఆయా వాటర్ బాడీస్‌కి పెనువిఘాతంతో పాటు “సిఫేజ్” సమస్య తీవ్రంగా ఉంటుందని నిపుణులు అంచనాలున్నాయి. ఫెల్డ్‌స్పర్ ఖనిజ తవ్వకాల్లో దీని భౌగోళిక లక్షణాలు ఒకటి “క్లే” రెండు “షీట్‌కాంపాక్ట్” మూడు “లంప్” క్యారెక్టర్లుంటాయి. ఇందులో రెండవదయిన షీట్‌ఫార్మేషన్ వల్ల పరిసరాలకు చాలా ఇబ్బందులొస్తాయంటున్నారు. మరి ఇలాంటి పరిస్థితుల్లో ఇప్పటికే దీనిపై తీవ్ర చర్చ సాగుతున్నందున సంబంధిత అధికారులు మౌనం వీడి అసలు నిజాలు చెప్పాలి ఉంటుంది.



## రూ. కోటి పైగా విలువ చేసే..

# 201 కేజీల గంజాయి పట్టివేత

### ఐదుగురు నిందుతులు అరెస్ట్..

### రిమాండ్ కు తరలింపు :ఎస్సై సూరజ్

**కొణిజర్ల జూన్ 14ప్రభాత వార్త :** కోటి రూపాయలకు పైగా విలువ చేసే 201 కేజీల గంజాయి పట్టుకొని, ఐదుగురు నిందుతులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు కొణిజర్ల ఎస్సై సూరజ్ తెలిపారు. వైరా ఏసీపీ సారంగపాణి ఆదేశాల మేరకు కొణిజర్ల పోలీసుల ఆధ్వర్యంలో కొణిజర్ల లోని హెచ్ పి పెట్రోల్ బంక్ పక్కన, సత్యసాయి ఫౌండరీ, పల్లిపాడు ఎదురుగా శనివారం వాహనాలు తనిఖీ చేస్తుండగా వైరా వైపు నుండి ఖమ్మం వెళ్తున్న ఒక బోలెరో వాహనం నెంబర్ TG 17 T 1992 నంబరు గల దానికి పైలెట్ గా వస్తున్న మారుతీ డిజైర్ కార్ నెంబర్ TS 17 U 1941 కారు అనుమానస్పదంగా వున్నట్లు గుర్తించి వాహనాలు తనిఖీ చేయగా ఐదుగురు వ్యక్తులు వాహనంలో అక్రమముగా ఎండు గంజాయి రవాణా చేస్తున్నట్లు గుర్తించి ఆయా వ్యక్తులను విచారించగా1) అమూల్ నానోబా గోరే, వయస్సు 35 సం,, వడునాగనాద్ గ్రామం, చకూర్ మండలం, లాతూర్ జిల్లా, మహారాష్ట్ర రాష్ట్రం, 2) వసంత జాధవ్, 40 సం, కోతవాడి తండా, బాన్సువాడ మండలం, కామారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం, 3) లక్ష్మణ్ నాగనాథ్ కరే, 26 సం,, చకూర్ గ్రామం, చకూర్ మండలం, లాతూర్ జిల్లా, మహారాష్ట్ర రాష్ట్రం, బోలెరో వాహనములో గల 4) షేక్ ఆన్సర్ 30, దుబ్బ గ్రామం, తాడ్కోలు పంచాయితీ, బాన్సువాడ మండలం, కామారెడ్డి జిల్లా. 5) షేక్ రహ్మత్ 32సం,,దుబ్బ గ్రామం, తాడ్కోలు పంచాయితీ, బాన్సువాడ మండలం, కామారెడ్డి జిల్లా చెందిన వారుగా గుర్తించి అరెస్ట్ చేసి, నిందుతుల వద్ద నుండి 201.45 ఎండు గంజాయి ని దాని విలువ 1,00,50,000/, 7 సెల్ ఫోన్ లను, నగదు 2800/, ఒక మారుతీ డిజైర్ కార్, ఒక బోలెరో వాహనాన్ని స్వాదీనపర్చుకొని రిమాండ్ నిమిత్తము కోర్టు కు పంపనైనది. గంజాయి సప్లయర్, రిసీవర్ లు పరారీలో వున్నారని ఎస్సై తెలిపారు.

# వడిసిన వేసవి సెలవులు...

### ఇక బడిబాట పట్టనున్న విద్యార్థులు

### నేడు పాఠ్యపుస్తకాల పంపిణీ .. ఈనెల 19 వరకు బడిబాట

**ఖమ్మం రూరల్, ప్రభాతవార్త :** వేసవి సెలవులు వడిసాయి. ఆట,పాటలకు స్వస్తి పలికి విద్యార్థులు ఇక బడిబాట పట్టనున్నారు. ఏప్రిల్ 24 నుంచి జూన్ 14 వరకు ప్రభుత్వము పాఠశాలలకు వేసవి సెలవులు ఇచ్చిన సంగతి తెలిసిందే. నేడు తిరిగి పాఠశాలలు వేసవి సెలవల అనంతరం పున ప్రారంభం కానున్నాయి. యాభై రోజుల పాటు ఆట, పాటల్లో మునిగి తేలిన విద్యార్థులు నేటి నుంచి పాఠశాలలకు వెళ్ళనున్నారు. ఈ మేరకు విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పండుగ వాతావరణం లో పాఠశాలలను పున ప్రారంభించే చర్యలను తీసుకున్నారు. ఇప్పటికే బడిబాట కార్యక్రమం గ్రామాల్లో నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు బడిబాట కార్యక్రమం కొనసాగుతుంది. ఈనెల 19 వరకు బడిబాట నిర్వహించేలా ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో ఉపాధ్యాయులు గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేస్తున్నారు. ఇప్పటికే ఆయా పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు చేరాయి. జిల్లా కేంద్రాల నుండి మండల కేంద్రాలకు ఆ తర్వాత పాఠశాలలకు పాఠ్యపుస్తకాలను చేర్చారు. నేడు పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేసేందుకు విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు తగిన ఏర్పాట్లు సిద్ధం చేశారు. సరఫరా కాని పుస్తకాలను రెండవ విడతలో అందజేయనున్నారు.



## దుమ్ముగూడెం మండలంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం

# ఏజెన్సీకే తలమానికం

### ఏజెన్సీలోని విద్యార్థులకు ఈ పాఠశాల వరం

### 200 కోట్ల రూపాయల నిధులతో పెద్ద నల్లబల్లి  చిన్న బండిరేవు మధ్య పాఠశాల నిర్మాణం

**దుమ్ముగూడెం  ప్రభాతవార్త :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం లోని దుమ్ముగూడెం మండలం పెద్ద నల్లబల్లి గ్రామ సమీపంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం ఏజెన్సీకే తలమానికంగా మారనుంది రాష్ట్ర ప్రభుత్వ నిధులతో సుమారు 200 కోట్ల రూపాయల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులు జరుగుతున్నాయి మే నెల రెండవ తేదీన రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు ఈ పాఠశాల నిర్మాణం 2027 సంవత్సరం నాటికి పూర్తి చేయాలని సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణాలు చేపట్టింది విద్య మరియు సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నిర్మాణ పనులు జరుగుతున్నాయి 2600 మంది విద్యార్థులు ఈ పాఠశాలలో విద్యను అభ్యసించేలా అన్ని వసతి సౌకర్యాలు ఉండేలానిర్మాణాలు కొనసాగుతున్నాయి.

### పాఠశాలలో విద్యార్థులకు ఉండే సౌకర్యాలు..

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల లో విద్యార్థులకు అన్ని వసతి సౌకర్యాలు ఉండేలా డిజైన్ చేశారు పాఠశాలలోనే ఆసుపత్రి క్యాంటీన్ వసతి సౌకర్యం తదితర మౌలిక వసతి సదుపాయాలు ఉండేలా నిర్మాణాలు జరుగుతున్నాయి నాలుగవ తరగతి నుండి 12వ తరగతి వరకు విద్యార్థులు చదువుకునేందుకు ఇక్కడ అవకాశాలు కల్పించారు.

### ఏజెన్సీ విద్యార్థులకు వరం

దుమ్ముగూడెం మండలంలోని పెద్ద నల్లబెల్లి  చిన్నబండిరేవు గ్రామాల మధ్య సుమారు 200 కోట్ల రూపాయల నిధులతో రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం పూర్తయితే ఏజెన్సీలోని పేద విద్యార్థులకు వరంగా మారనుంది పూర్తిగా సిబిఎస్ఇ సిలబస్ తో విద్యాబోధన సాగనుంది ఒకే పాఠశాలలో నాలుగవ తరగతి నుండి 12వ తరగతి వరకు విద్యార్థులు చదువుకునేందుకు వీలుగా ఈ నిర్మాణం జరుగుతుంది ఎంతోమంది విద్యార్థులు భవిష్యత్తు ను బంగారు బాటలు వేసుకునేందుకు ఈ పాఠశాల ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

### భద్రాచలం ఎమ్మెల్యే కృషితో నిర్మాణాలు

భద్రాచలం శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకట్రావు కృషి అభినందనీయం భద్రాచలం నియోజకవర్గం ఇంటిగ్రేటెడ్ పాఠశాల తీసుకురావడానికి ఆయన చేసిన కృషి ఎంతో ఉంది రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి దుమ్ముగూడెం మండలంలో ఈ నిర్మాణాలు చేపట్టేందుకు స్థానిక ఎమ్మెల్యే తన వంతు కృషి చేశారు అలాగే దుమ్ముగూడెం మండలంలోని చిన్న నల్లబెల్లి పెద్ద బండి రేవు గ్రామాల మధ్య ఉన్న ప్రభుత్వ భూమిని 35 ఎకరాలలో ఈ నిర్మాణాలు చేపడుతున్నారు ప్రభుత్వ భూమిని పాఠశాల నిర్మాణం కోసం అప్పగించేందుకు దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ సిబ్బంది కృషిని మంత్రి పొంగులేటి స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు శంకుస్థాపన రోజున అభినందించారు అన్ని వర్గాలకు చెందిన విద్యార్థులు ఈ పాఠశాలలో విద్యను అభ్యసించేందుకు అవకాశాలు ఉన్నాయి ఎంతోమంది పేద విద్యార్థులకు భవిష్యత్తు బంగారు బాటలు వేసుకునేందుకు ఈ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల దోహదం పడుతుందని అనటానికి సందేహం లేదు



# పచ్చిరొట్టతో..భూసారం సాకారం

**భూమి సారవంతం చేసే దిశగా రైతులు.**

**సలహాలు..సూచనలు అందిస్తున్న**

**వ్యవసాయ శాఖ అధికారులు.**

అధికంగా దిగుబడులు సాధించాలన్న ఆత్రుతతో రైతాంగం రసాయనిక ఎరువులను విచ్చలవిడిగా వినియోగిస్తు న్నారు.దీని వలన భూసారం దెబ్బ తినడమే కాకుండా పంట తీవ్రమైన పోషకాల లోపాలకు గురై చీడ పీడల ఉధృ తికి గురవుతుంది.వీటన్నిటికీ విరుగుడు పచ్చి ఎరువుల వాడకమేనంటున్నారు.



ఏన్కూరు,జూన్14,ప్రభాత వార్త :

పంటల సాగుకు సన్నద్ధమవుతున్న ప్రస్తుత తరుణంలో వివిధ రకాల పంటల సాగు చేసే రైతుల కోసం ముందుగా పచ్చిరొట్ట సాగు చేసుకుంటే పొలాలు ఎంతో సారవంతమవుతాయి.తద్వారా భూమిలో భూసారం పెరిగి అధిక పం ట దిగుబడిలు సాధించవచ్చు.పచ్చిరొట్ట విత్తనాలు ప్రస్తుతం పంపిణీ చేస్తున్నారు.రైతులు వరి..టమాటా ఇతర కూ రగాయల పంటల సాగులో సేంద్రియ ఎరువులను తగు పాళ్లలో భూమికి అందించడంలో పచ్చిరొట్ట ఎంతో ఉపయో గపడుతుంది..సాగులో రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించేందుకు రైతులు ప్రత్యామ్నాయ చర్యలు చేపడు తున్నారు.ఏటా వ్యవసాయ పంటల సాగులో భాగంగా..విచ్చల విడిగా ఉపయోగిస్తున్న రసాయనిక ఎరువులు..క్రి మిసంహారక మందులు వాడకంతో భూమిలో సారవంతం తగ్గి ఆశించిన స్థాయిలో పంట దిగుబడి రావడం లేదు. అయితే ఈచర్యలకు స్వస్తి పలికి భూమిని సారవంతం చేసే దిశగా రైతులు అడుగులు వేస్తున్నారు.ఇందులో భా గంగానే సేంద్రియ ఎరువుల సాగుపై అన్నదాతలు ఆసక్తి చూపుతున్నారు.

**భూసారం పెంచే దిశగా రైతన్న..**

ఇప్పుడు సాగుకు ముందు రైతులు భూమిని సారవంతం చేసేందుకు గేదెలు..మేకలు..గొర్రెలు తదితర పశువుల పే డతో పాటు కోళ్ల ఎరువును ఉపయోగించేవారు.దీంతో భూమి సారవంతమై సాగు చేసిన పంటలు చీడ పీడలను త ట్టుకునేవి.త ద్వారా తక్కువ పెట్టుబడితో రైతులు అధిక దిగుబడి పొందేందుకు అవకాశం ఏర్ప డేది.అయితే ఆధు నిక జీవన విధానంతో పల్లెలకు సైతం విస్తరించిన ప్రస్తుత పరిస్థితుల్లో గ్రామాలలో సైతం పశు పోషణ పూర్తి స్థాయి లో తగ్గి కనీసం పశువుల పేడ దొరకని పరిస్థితి నెలకొంది. ఒకవేళ లభించిన ఒక టాక్టర్ ఎరువు దాదాపు మూడు వే ల రూపాయల నుంచి ఐదు వేల రూపాయలు వరకు ఖర్చు అవుతుంది.దీంతో రైతులపై ఆర్థిక భారం పెరుగు తుం ది.దీనికి తోడు ఒక ట్రాక్టర్ ఎరువు 10 నుంచి 15 కుంటల విస్తీర్ణానికి మాత్రమే సరిపోతుంది.ఈ నేపథ్యంలో రైతు లు తక్కువ ఖర్చుతో సాగయ్యే సేంద్రియ (పచ్చిరొట్ట)ఎరువుల సాగుపై దృష్టి సారిస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ పంటలను ప్రోత్స హించేందుకు రైతులకు రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు సరఫరా చేస్తుంది.దీంతో ఖరీఫ్ సాగుకు ముందు రైతులు జనము..జీలుగు..పిల్లి పెసర వంటి సేంద్రియ ఎరువుల పంటలు సాగు చేసి భూసారం పెంచుకుం టున్నారు.దీని వలన ఎరువు వినియోగం వలన భూమి గుల్ల భారుతుంది.అలాగే భూసారం కూడా బాగా పెరుగు తుంది.పొలానికి నీటిని..పోషక పదార్థములను నిల్వ ఉంచుకునే శక్తి పెరగడంతో మొక్కల వేర్లకు గాలి..నీరు..పో షకాలు పుష్కలంగా అందుతాయి.జనము..జిలుగులు..పిల్లి పెసర వంటి పచ్చి రొట్ట విత్తనములను ఎరువుగా త క్కువ ఖర్చుతోనే పెంచుకోవచ్చు.వీటి ద్వారా భూములు మరింత సారవంతమవుతాయి. భూమిలో ఆమ్లా..క్షార గుణాలను పెంపొందించడం..మొక్కలకు పోషక పదార్థాల లోపాలు రాకుండా చూసుకోవడంతో పాటు పంట నా ణ్యత..దిగుబడులు మెరుగుపడేందుకు ఈరకం విత్తనాలు ఎరువుగా వేయడం వల్ల చీడ పీడల బెడద తగ్గుతుం ది.పంటలో కలుపు మొక్కలను కూడా నివారించవచ్చు.వర్షపు నీటిని వృధా పోనీకుండా భూమిలో ఇంకేలా చేస్తుం ది.పంటలకు మేలు చేసే రకాలు సూక్ష్మ క్రిములు భూమిలో వృద్ధి పొందేందుకు ఉపయోగపడుతుంది.పప్పు జాతి పచ్చి రొట్ట పైరు వల్ల భూమిలో నత్రజనిని స్థిరీకరించి భూసారం పెంపొందించవచ్చు.

**తక్కువ ఖర్చు..ఎక్కువ విస్తీర్ణం..**

తక్కువ ఖర్చుతో ఎక్కువ విస్తీర్ణంలో సాగయ్యే ఈ పంటలతో రైతులు దృష్టి సారించాలని వ్యవసాయ శాఖ అధికా రులు సూచిస్తున్నారు.భూసారం తగ్గిపోయిందాని విచ్చల విడిగా డిఏపి..యూరియా వంటి ఎరువులు వాడితే భవి ష్యత్తులో భూములు సాగుకు పనికి రాకుండా పోతాయని అధికారులు చెబుతున్నారు. పచ్చి రొట్ట ఎరువులు సా గు చేయడంతో రసాయనిక ఎరువుల వినియోగం తగ్గి రైతులకు ఆర్థికంగా మేలు చేకూరుతుందని..రైతులు ఈ ది శగా ఆలోచన చేయాలని అధికారులు కోరుతున్నారు

**.సేంద్రియ ఎరువుతో ఉపయోగాలు..**

నత్రజనిని స్వీకరించే బ్యాక్టీరియా ఎక్కువవుతుంది.భూమిలో సేంద్రీయ కర్బనం అధికంగా పెరుగుతుంది.దీంతో పంటకు చెడు ప్రభావం పూర్తిగా తగ్గుతుంది.కృత్రిమ ఎ రువుల వినియోగం తగ్గి భూమి సారవంతం అవుతుంది. పెట్టుబడులు సైతం తగ్గి అధిక దిగుబడి పొందే అవకాశం ఉంటుంది.

**కలియ దున్నడంతో పంట**
**దిగుబడి పెరిగే అవకాశం.**
**నరసింహారావు.మండల వ్యవసాయ శాఖ అధికారి.**



ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న పచ్చి రొట్ట విత్తనాలను రైతులు స ద్వి ని యో గా గ ం చేసుకోవాలి.సేంద్రీ య ఎరువులను సాగు చేసి పొలములో కలియ దున్నడంతో భూమి సారవంతమై పంట దిగుబడి పెరిగే అవకాశం ఉంటుంది.దీంతో పా టు పెట్టుబడి ఖర్చు సైతం ఆదా అవుతుంది.పచ్చి రొట్ట విత్తనాలు చల్లుకోవడం వల న పంట పొలాలలో భూసారం పెరుగుతుంది..సేంద్రియ ఎరువుల గుణము భూమిలో ఎక్కువగా ఉంటుంది.తద్వారా స్వచ్ఛ మైన ఆరోగ్యాన్ని మేలు చేసే పంట దిగుబడులు సాగించవచ్చు.కాబట్టి రైతులు తప్పకుండా పచ్చి రొట్ట విత్తనాలను తమ పొలాల్లో సాగు చేసుకోవాలి.

# పసర మందు నమ్మి యువరైతు ప్రాణాపాయ స్థితిలో

**పాము కాటుకు ఆసుపత్రికి**

**వెళ్లకుండా నాటు వైద్యం**

**విషం శరీరమంతా పాకి రెండు**

**కిడ్నీలు 95శాతం దెబ్బతిన్నాయి**

**ఖమ్మం ప్రైవేట్ ఆసుపత్రిలో**

**మృత్యువుతో పోరాటం**

చంద్రుగొండ, ప్రభాత వార్త

పాము కాటుకు గురైన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లకుండా నాటు వైద్యం చేయించుకోవడంతో ఓ యువరైతు ప్రాణాపాయ స్థితికి చేరుకున్న ఘటన చంద్రుగొండ మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

**అసలేం జరిగింది?**

చంద్రుగొండ మండలం గానుగపాడు గ్రామానికి చెందిన రాసబంటి నరసింహారావు అనే యువ రైతు శనివారం ఉదయం తన వ్యవసాయ భూమిని ట్రాక్టర్‌తో దున్నిస్తున్నాడు. అడ్డుగా ఉన్న పైపులను తొలగిస్తుండగా ఖీరక్త పింజర్ఖి అనే పాము కాలుపై కాటు వేసింది. పాము కాటుతో రూపాయి బిళ్ల సైజులో గాయమైంది. ట్రాక్టర్ డ్రైవర్ వెంటనే గాయానికి గుడ్డ కట్టి నరసింహారావును ఇంటికి తరలించాడు.

**ప్రాణాల మీదకు తెచ్చిన పసర మందు:**

కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లకుండా, గ్రామంలోనే ఐదు దశాబ్దాలుగా పాము కాటుకు ఖీఆకు పసరఖి మందు ఇస్తున్న నాటు వైద్యుడి దగ్గరకు తీసుకెళ్లారు. పసర



మందు తాగించి, ఆ వైద్యుడి పర్యవేక్షణలోనే రాత్రంతా ఉంచారు. దీంతో విషం శరీరమంతా పాకిపోయింది. క్రమంగా కళ్లు మసకబారడం, మూత్రం బంద్ కావడంతో నరసింహారావు తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు.ఆదివారం ఉదయం స్థానిక ఆర్ఎంపీ వైద్యుడు గమనించి కుటుంబ సభ్యులపై మండిపడడంతో హుటాహుటిన కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే విషం పాకి రెండు కిడ్నీలు 95!! పాడైపోయాయని వైద్యులు తెలిపారు. "ఇతను బతకాలంటే ఖమ్మం లేదా వరంగల్ ఎంజీఎంకు తీసుకెళ్లండి" అని ప్రభుత్వ వైద్యులు చేతులెత్తేశారు.

**ఖమ్మంలో కొన ఊపిరితో:**

కుటుంబ సభ్యులు వెంటనే ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరీక్షి ంచిన వైద్యులు "పరిస్థితి చేయి దాటిపోయింది. రెండు కిడ్నీలు 95!! పైగా పాడయ్యాయి. ఇతర అవయవాలపై కూడా ప్రభావం పడింది. అన్ని రకాల స్పెషలిస్ట్ డాక్టర్లు ఉండే మమత ఆసుపత్రికి తీసుకెళ్లండి" అని సూచించారు. ప్రస్తుతం మమత ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. "పాము కరిచి చాలా సమయం గడిచింది. ప్రాణాలు కాపాడటం 99!! కష్టమే, అయినా మా ప్రయత్నం చేస్తున్నాం" అని వైద్యులు తెలిపారు.

**అవగాహన లోపం:**

ప్రతి గ్రామంలో అంగన్వాడీలు, ఆశా వర్కర్లు ఉన్నా పాము కరిస్తే వెంటనే ఆసుపత్రికి వెళ్లాలనే అవగాహన కల్పించకపోవడం బాధాకరమని స్థానికులు అంటున్నారు. "ఇప్పటికీ ఆకు పసర, భూత వైద్యాలు నమ్మి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. సంబంధిత అధికారులు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి" అని కోరుతున్నారు.

**రోదిస్తున్న కుటుంబం:**

నరసింహారావు కుటుంబం నిరుపేద కుటుంబం. అతనికి భార్య లక్ష్మి ్మ, 8 ఏళ్లు, 10 ఏళ్ల ఇద్దరు కూతుర్లు ఉన్నారు. భర్త మృత్యువుతో పోరాడుతుంటే భార్య లక్ష్మి ్మ తల్లడిల్లిపోతోంది. తండ్రిని చూసి ఏడుస్తున్న చిన్నారులను చూసి ప్రతి ఒక్కరూ కంటతడి పెడుతున్నారు. కొనఊపిరితో పోరాడుతున్న నరసింహారావు క్షేమంగా ఇంటికి రావాలని అందరూ ప్రార్థిస్తున్నారు... పాము కరిస్తే వెంటనే 108కి కాల్ చేసి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలి. పసర మందులు, నాటు వైద్యం ప్రాణాలకే ప్రమాదం. యాంటీవీనమ్ ఇంజక్షన్ ఒక్కటే పాము కాటుకు విరుగుడు. డాక్టర్ చెప్తున్నారు..

## మున్నేరు లో మృతదేహం

ఖమ్మం అర్బన్,జూన్14(ప్రభాత వార్త)



ఖమ్మం నగరంలోని సుందరయ్య నగర్ కు చెందిన వనమాల జయ శంకర్ 21 సంవత్సరాలు నిన్న ప్రకాష్ నగర్ మున్నేరు లో ప్రమాదవశాత్తు పడి మృతి చెందినాడు ఇట్టి సమాచారాన్ని మూడవ పట్టణ పోలీస్ వారు అన్నం ఫౌండేషన్ కి ఇవ్వగా వెంటనే స్పందించిన అన్నం ఫౌండేషన్ అన్నం ఫౌండేషన్ అంబులెన్స్ తో ఘటనా స్థలం వద్దకు చేరుకొని ఏటిలో ఉన్న జయశంకర్ మృతదేహాన్ని బయటకు తీసి ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురికి తరలించి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని శివగారం నుండి నగరంలోని సుందరయ్య నగర్ లో ఉన్నటువంటి ఇంటికి మృతదేహాన్ని తరలించడం జరిగినది అన్నం ఫౌండేషన్ ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు పాటు సిబ్బంది పాల్గొన్నారు

## మణుగూరులో జేసీబీలో షార్ట్ సర్క్యూట్‌కమ్ముకున్న పొగలు

మణుగూరు, ప్రభాత వార్త, జూన్14:

మణుగూరు పట్టణంలోని సిపిఐ కార్యాలయం ఎదుట ఆదివారం ఒక జేసీబీ వాహనంలో ఒక్కసారిగా ప్రమాదం చోటుచేసుకుంది. వాహనంలోని వైరింగ్ షార్ట్ సర్క్యూట్ కావడంతో ఒక్కసారిగా భారీగా పొగలు కమ్ముకున్నాయి. దీంతో స్థానికులు, వాహనదారులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సకాలంలో స్పందించి తగిన జాగ్రత్తలు తీసుకోవడంతో తృటిలో పెద్ద ప్రమాదం తప్పింది.



# సోంపల్లి ఇసుక ర్యాంపు వద్ద రోడ్డు ప్రమాదం

**- లారీ ఢీకొని బ్లూకోల్ట్ సిబ్బందికి గాయాలు,**

**బైక్, 2 ట్యాబ్‌లు ధ్వంసం**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:
బూర్గంపహాడ్ మండల పరిధిలోని సోంపల్లి ఇసుక ర్యాంపు వద్ద ఆదివారం గ్రామస్తులు లారీలను అడ్డుకుంటున్నారన్న సమాచారంతో వెళ్లి సమస్యను పరిష్కరించి తిరిగి వస్తున్న బ్లూకోల్ట్ సిబ్బందిని లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు పోలీస్ సిబ్బందికి గాయాలయ్యాయి. ఈ సంఘటనకు సంబంధించి ఎస్సై మేడ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం సోంపల్లి ఇసుక ర్యాంపు వద్ద సోంపల్లి గ్రామస్తులు లారీలను అడ్డుకుంటున్నారని సమాచారం అందడంతో బూర్గంపహాడ్ బ్లూకోల్ట్ సిబ్బంది కానిస్టేబుల్స్ మంగీలాల్, హోంగార్డు శ్రీనివాసరావు అక్కడికి వెళ్లారు. గ్రామస్తులకు సర్దిచెప్పి లారీలను పంపించి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. దోమల వాగు నుండి బయటకు వస్తున్న క్రమంలో ఏపీ 16 టి జె 3569 నెంబర్ గల లారీ డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా నడిపి ముందు వెళ్తున్న బ్లూకోల్ట్ సిబ్బంది బైకును వెనుక నుంచి బలంగా ఢీకొట్టాడు. కానిస్టేబుల్ మంగీలాల్, హోంగార్డు శ్రీనివాసరావు పోలీస్ బైక్



పూర్తిగా ధ్వంసం, విధుల్లో వాడే రెండు ట్యాబ్‌లు పాడైపోయాయి గాయపడిన సిబ్బందిని వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని, లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. ఇసుక లారీల డ్రైవర్లు వేగ నియంత్రణ పాటించాలని, నిరక్ష ్యంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో నోటుబుక్స్ విక్రయాలు నియంత్రించాలి

**- బుక్ స్టాల్స్ యజమానులు**

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :
ప్రైవేట్ పాఠశాలలు తల్లిదండ్రులకు నేరుగా నోటుబుక్స్, ఇతర విద్యా సామగ్రిని విక్రయించడం వల్ల స్థానిక బుక్ స్టాల్స్ అమ్మకాలపై తీవ్ర ప్రభావం పడిందని బుక్ స్టాల్ వ్యాపారులు ఆదివారం ప్రకటన ద్వారా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జీఎస్టీ, ట్రేడ్ లైసెన్సులు తీసుకుని ప్రభుత్వ నిబంధనల మేరకు వ్యాపారం నిర్వహిస్తున్న తమలాంటి చిరు వ్యాపారులు నష్టాలను ఎదుర్కొంటున్నారని, దశాబ్దాలుగా పుస్తకాలు, నోటుబుక్స్ విక్రయాలపై ఆధారపడి జీవనం సాగిస్తున్న అనేక కుటుంబాలు ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సాధారణంగా పాఠశాలలు ప్రారంభమయ్యే ఈ సీజన్‌లోనే ఏడాది మొత్తం వ్యాపారంలో అధిక భాగం జరుగుతుందని, ఆ ఆశతో ముందుగానే భారీ మొత్తంలో నోటుబుక్స్, స్టేషనరీ సామగ్రిని కొనుగోలు చేసి నిల్వ ఉంచామని వ్యాపారులు పేర్కొన్నారు. అయితే ఈసారి అమ్మకాలు గణనీయంగా తగ్గిపోవడంతో పెట్టుబడులు కూడా తిరిగి వచ్చే పరిస్థితి కనిపించడం లేదని, ప్రైవేట్ పాఠశాలల్లో నోటుబుక్స్ విక్రయాలపై సంబంధిత అధికారులు దృష్టి సారించి, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని వ్యాపారులు కోరుతున్నారు. విద్యార్థుల ప్రయోజనాలతో పాటు చిన్న వ్యాపారుల జీవనోపాధిని కూడా దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల విద్యకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, అదే సమయంలో చిరు వ్యాపారుల జీవనోపాధి దెబ్బతినకుండా సమతుల్య విధానాన్ని ప్రభుత్వం అమలు చేయాలని బుక్ స్టాల్స్ యజమానులు కోరారు.


# బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త పనిచేయాలి

**- బిజెపి రాష్ట్ర నేత కుంజా ధర్మా**

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :
భద్రాచలంలో బీజేపీ నియోజకవర్గ కార్యాలయంలో ఆదివారం ఆ పార్టీ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు కుంజా ధర్మా మాట్లాడుతూ, బిజెపి దేశంలో అత్యంత క్రమశిక్షణ కలిగిన పార్టీ అని అన్నారు. పార్టీ అభివృద్ధి, బలోపేతం కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త ఒక బాధ్యతను స్వీకరించి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను గ్రామస్థాయికి తీసుకెళ్లి ప్రజల్లో పార్టీపై మరింత విశ్వాసం పెంచే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే కార్యక్రమాలు, సభ్యత్వ విస్తరణ, బూత్ స్థాయి నిర్మాణం మరియు పార్టీ సంస్థాగత బలోపేతంపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. అనంతరం ఇటీవల పార్టీలో కీలక బాధ్యతలు స్వీకరించిన బీజేపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు కుంజా ధర్మా, బీజేపీ రాష్ట్ర ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి కుంజా సంతోష్, బీజేపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు ములిశెట్టి



రామోహన్ రావులను పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ భద్రాచలం మండల ఇంచార్జీ తాటి పాముల ఐలయ్య, మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, నాయకులు నిడదవోలు నాగబాబు, పి.సి. కేశవ్, ముత్యాల చంద్రశేఖర్, చెల్లుబోయిన వెంకన్న, ఆవుల సుబ్బారావు, అల్లాడి వెంకటేశ్వరరావు, దేవరపల్లి వెంకటేశ్వర్లు, అల్లాడి వెంకట సుబ్బారావు, శేర్ శ్రీనివాస్, గంగులకుర్తి రామాచారి, జి. వెంకటేశ్వర్లు, గార్లపాటి శ్రీనివాస్, అన్నం సాయి లక్ష్మణ్, మండల గురుసాయి, జె. ప్రభాకర్, లంకా విమల, కెల్లా అప్పారావు, సి.హెచ్. పాపయ్య, పి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




## నేత్రపర్వంగా సీతారాముల కళ్యాణం

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం ఆదివారం నేత్రపర్వంగా సాగింది. అర్చక స్వాములు వేకువ జామునే దేవస్థానానికి చేరుకుని శ్రీస్వామి వారి ఆలయ తలుపులు తెరిచి సుప్రభాత సేవ, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం తంతును నిర్వహించారు. ముందుగా పవిత్ర గౌతమీ నది నుండి మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ తీర్థపు బిందెలో జలాలను తీసుకుని వచ్చి శ్రీస్వామి వార్ల మూలవరులకు అభిషేకాన్ని నిర్వహించారు. ప్రత్యేక పూజా కార్యక్ర మాల అనంతరం శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులలో శ్రీస్వామి వారిని ఆవాహనం చేసి భక్తుల జయ జయ ధ్వానాల నడుమ బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు కళ్యాణ తంతు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా అర్చక స్వాములు శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహా సంక ల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు భక్తజనులంతా కళ్లార్పకుండా చూస్తూ తరలించారు. కళ్యాణంలో పాల్గొన్న వారికి దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



# విద్యార్థుల ప్రవేశాలు తగ్గడానికి పాలకుల విధానాలే కారణం: టిపిటిఎఫ్

భద్రాచలం క్రైమ్, ప్రభాతవార్త:
విద్యారంగానికి బడ్జెట్లో సరిపడా నిధులు కేటాయించకపోవడం పాఠశాలలో కనీస వసతి సౌకర్యాలు కల్పించకపోవడం తగినంత మంది ఉపాధ్యాయులను సరైన సమయంలో నియమించకపోవడం వల్లనే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ప్రవేశాలు ప్రతి సంవత్సరం తగ్గుతూ వస్తున్నాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలు అందుకు కారణమని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు బుటారి రాజు అన్నారు. టిపిటిఎఫ్ భద్రాచలం కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు పాయం కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన భద్రాచలం ప్రాంత బాధ్యుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ... పాలకులు మారినప్పుడల్లా తమకు అనుకూలమైన రీతిలో




విద్యారంగాన్ని అనేక తిరోగమన మార్పులకు గురిచేస్తూ పేద బలహీన వర్గాల బాలబాలికలకు విద్యను దూరం చేయాలని చూస్తున్నారని అన్నారు. విద్యను సరుకుగా, వ్యాపార రంగంగా మార్చారని అన్నారు. విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని మూతబడిన ఆరు వేల పాఠశాలలను తెరిపిస్తామని ప్రతి ఆవాస ప్రాంతంలో ప్రాథమిక పాఠశాలలను నెలకొల్పుతామని ఎన్నికల ప్రణాళికలో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి 27 వేల పాఠశాలలను 4 వేలకు కుదిస్తామని ఒక పత్రిక చర్చ కార్యక్రమంలో ప్రకటించడానికి విరమించుకోవాలని డిమాండ్ చేశారు. చిన్నచిన్న ప్రైవేటు పాఠశాలల నుండి కార్పొరేట్, నేషనల్ ఇంటర్నేషనల్ పాఠశాలల ఏర్పాటుకు ఇతోధికంగా ప్రభుత్వాలు ప్రోత్సాహం ఇస్తున్నాయని, వీటిలో ప్రత్యక్షంగానో పరోక్షంగానో పాలక వర్గాల నాయకులకు వాటాలు ఉన్నాయని అన్నారు. విద్య వైద్య రంగాలకు ఖర్చు తప్ప ఆదాయం రాదని కేంద్ర రాష్ట్ర పాలకులు వీటిని వదిలించుకోవాలని చూస్తున్నారని, ప్రభుత్వ విద్యారంగాన్ని పాఠశాలలను మేధావుల ప్రజల మీడియా వారి సహకారంతో మనమే రక్షించుకునే పోరాటాలలో భాగం పంచుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు తాటి సత్తిబాబు, పాయం కృష్ణయ్య, రాష్ట్ర మాజీ కార్యదర్శి మునిగడప రామాచారి, బి.ప్రకాష్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ప్రెస్ క్లబ్ ఎన్నిక

### అధ్యక్షులుగా నిమ్మగడ్డ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అక్కపెల్లి నరేష్.

**మంగపేట మే14, ప్రభాతవార్త.** మంగపేట మండలంలోని విలేకరులుగా పని చేస్తున్న సీనియర్ అక్రిడిటేషన్ జర్నలిస్టుల నూతన మండల కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు ఎర్రం స్వామి అధ్యక్షతన కమలాపురం గ్రామంలో జరిగిన సమావేశంలో అనేక సమస్య లను ప్రస్థావించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అయినా విలేకరులకు సమస్యలు పరిస్కారం కాలేదని వాటిని సాధించడమే లక్ష్యమన్నారు నూతన కమిటీ అధ్యక్షులు కార్యదర్శి సీనియర్ అక్రిడిటేషన్ జర్నలిస్ట్ ల సంఘం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన నిమ్మగడ్డ శ్రీనివాస్, అక్కపెల్లి నరేష్ లను





ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా వడ్లకొండ శ్రీనివాస్, పల్లాపు రమేష్ లను, కోశాధికారిగా కురిమిళ్ళ శ్యామ్, ప్రచార కార్యదర్శులుగా మఠం రమేష్, అక్కినపెల్లి వెంకటేశ్వర్ల ను కార్యవర్గ సభ్యులుగా అక్కపెల్లి రాజేష్, మహమ్మద్ ఇషాక్ లను గౌరవ అధ్యక్షులుగా ఎర్రం స్వామి, మేడ ఆదినారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతంగా ఎన్నికైన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అక్రిడేషన్ కలిగి సీనియారిటీ ఉన్న ప్రతి సభ్యుడికి ప్రెస్ క్లబ్ సభ్యత్వం కల్పిస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్రిడేషన్ కమిటీ జిల్లా డైరెక్టర్ వడ్లకొండ వీరయ్య, కమిటీ సభ్యులు చింత కుమారస్వామి, ఎండి రఫీ, గాజుల పవన్, శివనేని మహేష్ పాల్గొన్నారు.

# పసర ఎస్. ఐ. తాజుద్దీన్ ఇచ్చిన ధైర్యమే అస్త్రం

### జిల్లా క్రికెట్ కప్‌ను కైవసం చేసుకున్న పసర టీం



**గోవిందరావుపేట ప్రభాతవార్త** బరిలో దిగితే గెలుపే లక్ష్యం అని నినదించిన,పసర యువసేన, జిల్లా స్థాయి క్రికెట్ ఫైనల్‌లో ప్రత్యర్థుల పని పట్టింది. ఈ విజయం వెనుక పసర ఎస్సై తాజుద్దీన్ ఇచ్చిన ధైర్యమే ప్రధాన అస్త్రంగా నిలిచిందని మువ్వ భాను ప్రకాష్ అన్నారు.టోర్నీ మొదటి నుంచి అజేయంగా దూసుకొచ్చిన పస్రా టీం, ఫైనల్ పోరులో రెచ్చిపోయింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పసర బ్యాటర్లు క్రీజులో యుద్ధం చేశారు. ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడి సిక్సర్ల మోత, బౌండరీల జాతరతో స్కోరు బోర్డును పరుగులెత్తించారు. భారీ లక్ష్యాన్ని ముందుంచి సగం మ్యాచ్ అక్కడే గెలిచారు.అనంతరం బౌలింగ్‌లో పస్రా కుర్రాళ్ల నిప్పులు చెరిగారు. వరుస వికెట్లతో ప్రత్యర్థి జట్టును కోలుకోలేని దెబ్బ తీశారు. ఒక్కరిని కూడా క్రీజులో నిలవనీయకుండా చిత్తు చేసి కప్‌ను కైవసం చేసుకున్నారు."ఎస్సై తాజుద్దీన్ సార్ ఇచ్చిన ధైర్యమే మమ్మల్ని గెలిపించింది. మైదానంలోకి అడుగుపెట్టే ముందు ఆయన మాటలు మాలో కసిని రగిలించాయి" అని విజేత జట్టు సభ్యులు ఏకకంఠంతో చెప్పారు. కోచ్ వ్యూహం, ఆటగాళ్ల కష్టంతో పాటు ఎస్సై మద్దతు తోడవ్వడంతోనే ఈ విజయం సాధ్యమైందన్నారు.ఎస్సై తాజుద్దీన్ మాట్లాడుతూ, "యువత తలచుకుంటే సాధ్యం కానిది ఏదీ లేదు. క్రీడలు క్రమశిక్షణతో పాటు గెలిచే మనస్తత్వాన్ని ఇస్తాయి. పసర కుర్రాళ్ల దూకుడు జిల్లాకే గర్వకారణం" అని అగ్నికణాలు రగిల్చారు. ఈ విజయంతో పసర పేరు జిల్లా మొత్తం దద్దరిల్లిపోయింది. ఒక్క ఎస్సై ఇచ్చిన భరోసాతో ఓ కుగ్రామం క్రీడా చరిత్రను తిరగరాసింది.

# గిరిజనేతర భూముల్లో, స్థానికేతర గిరిజనులు భూ ఆక్రమణ

### చట్టాలను అడ్డుపెట్టుకుని ఆక్రమణలకు పాల్పడుతున్నారని గిరిజనేతరుల ఆవేధన

### ఆధారాలు లేకుండా ఘర్షణలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు ఎస్సై మహేష్

**ప్రభాతవార్త ఏటూరునాగారం, జూన్ 14, :** ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఐటీడీఏ క్రాస్ రోడ్ రాళ్ళకుంట చెరువు శివారు భూములలో స్థానికేత గిరిజనులు, స్థానిక గిరిజనేతరుల పంట పొలాల భూముల్లో ఆక్రమణకు పాల్పడుతుండడంతో ఆదివారం ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది .సమాచారం అందుకున్న ఏటూరునాగారం ఎస్సై మహేష్ తమ సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని ,స్థానిక గిరిజనేతర రైతులకు, భూఆక్రమణకు వచ్చిన స్థానికేతర గిరిజనులకు నడుమ జరుగుతున్న వాగ్వాదాన్ని అడ్డుకుని విషయాన్ని అడిగి తెలుసుకోగా స్థానిక గిరిజ నేత రులు మేము పూర్వం నుండి ఈ భూముల్లో సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, వేర్వేరు ప్రాంతాల నుండి కొందరు ఇక్కడికి వచ్చి భూములను కబ్జా చేస్తూ గిరిజన, గిరిజనేతరులుగా విభజన లు సృష్టిస్తూ



తగాదాలు సృష్టిస్తున్నారని చూస్తూ ఊరుకోమని ప్రాణాలైనా వదులుతాం కానీ భూముల జోలికి వస్తే ఊరుకోమని ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటాలు చేస్తూ వారి ఆగడాలను అడ్డుకుంటామని ఎస్ఐకి స్పష్టం చేశారు . అనంతరం వివిధ ప్రాంతాల నుండి వచ్చిన స్థానికేతరులను ఎస్సై వివరణ కోరగా మేము ఆదివాసీయులం ఈ ప్రాంతంలో ఎక్కడి భూములలో అయిన మేము ఉండే హక్కులు రాజ్యాంగం, చట్టాలు మాకు కల్పించిందని, అందుకే మేము ఈ భూములలో నివాసాలు ఏర్పాటు చేసుకుంటామని ఎస్సైకి తెలిపారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ ఖాలీగా ఉన్న భూములలో ఈ విధంగా గుడిసెలు వేసి ఆక్రమించుకునేందుకు ,ఎలాంటి ఆదారాలు లేకుండా ఇలా ఘర్షణలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించడంతో గొడవ సద్దుమణిగింది .

# మంత్రి సీతక్క ఆదేశాలు.. వెంకటకృష్ణ అమలు

### ఎల్బీనగర్ గ్రామంలో మృతుని కుటుంబానికి తక్షణ సహాయం.

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** మండలంలోని రాంనగర్ పంచాయతీ పరిధిలోని ఎల్బీనగర్ గ్రామానికి చెందిన కోటే వెంకటేశ్వర్లు అనారోగ్యంతో ఆది వారం మరణించారు. మృతుడి భౌతికకాయానికి గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలతో మృతుడి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబానికి ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వెంకటకృష్ణ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్మికశాఖ అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సూదిరెడ్డి జనార్ధన్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సూడి సత్తిరెడ్డి, రాంనగర్ సర్పంచ్ ఆలోత్ స్రవంతికిషన్, దుంపెల్లిగూడెం గ్రామ అధ్యక్షులు బొల్లు కుమార్, కందుల అశోక్, సామ నరేందర్ రెడ్డి, ఈసం కమలాకర్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# చల్వాయి మోడల్ స్కూల్‌లో ఫిజిక్స్ లెక్చరర్ పోస్టు ఖాళీ దరఖాస్తులకు ఆహ్వానం

### ప్రిన్సిపల్ గండు కుమార్

**గోవిందరావుపేట ప్రభాతవార్త :**



చల్వాయి మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో గంటల ప్రాతిపదికన పని చేసేందుకు, ఫిజిక్స్ లెక్చరర్ పోస్టుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ గండు కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు 9, 10వ తరగతులతో పాటు ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఫిజిక్స్ బోధించాల్సి ఉంటుంది.అర్హతలుఎం.ఎస్సీ, బి.ఎడ్ పూర్తిచేసి, 9, 10వ తరగతులు మరియు ఇంటర్మీడియట్ స్థాయిలో బోధనా అనుభవం ఉన్న అభ్యర్థులు అర్హులు.వేతనం" నెలకు గరిష్టంగా 100 తరగతులు బోధించినందుకు రూ. 18,200 వేతనం చెల్లించ బడుతుంది. ఆసక్తి గల అభ్యర్థులు జూన్ 15, 16, 17 తేదీలలో తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, బయోడేటాతో నేరుగా కళాశాలను సందర్శించి దరఖాస్తు చేసుకోవాలి. ఎంపిక ప్రక్రియలో భాగంగా జూన్ 20వ తేదీన డెమో క్లాస్ మరియు ఇంటర్వ్యూ నిర్వహించనున్నారు. మరిన్ని వివరాలకు కళాశాల కార్యాలయంలో సంప్రదించాలని ప్రిన్సిపల్ కోరారు.

# ఖేలో ఇండియా అస్మిత సైక్లింగ్ పోటీల్లో క్రీడాకారిణి సుమన శ్రీకి స్వర్ణ పతకం

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం జూన్ 14 :** ములుగు జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ క్రీడా మంత్రిత్వ శాఖ




మరియు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎస్ ఏ ఐ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక ఖేలో ఇండియా అస్మితా ఉమెన్స్ లీగ్ జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలలో ఏటూరునాగారం కరాటే అకాడమీకి చెందిన క్రీడాకారిణి అలువాల సుమన శ్రీ అద్భుత ప్రతిభ కనబరిచి జూనియర్ గర్ల్స్ విభాగంలో ప్రథమ స్థానాన్ని సాధించి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకో గా ఈ సందర్భంగా ములుగు జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బాదాం ప్రవీణ్ విజేత సుమన శ్రీని ప్రత్యేకంగా అభినందించి మెడల్ అందజేసి సన్మానించారు.ఈ సందర్భంగా బాదాం ప్రవీణ్ మాట్లాడుతూ, "ఏటూరునాగారం వంటి గ్రామీణ ప్రాంతాల నుంచి క్రీడాకారిణులు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో రాణించడం ఎంతో గర్వకారణంగా ఉందని ,ఖేలో ఇండియా అస్మితా లీగ్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభ వెలుగులోకి వస్తూ యువ క్రీడాకారులకు మరింత ప్రోత్సాహం లభిస్తోంది" అని అన్నారు. ఈ సందర్భంగా కోచ్ హుస్సేన్ ను అభినందించారు కరాటే అకాడమీ శిక్షకులు, క్రీడా సంఘ ప్రతినిధులు, తల్లిదండ్రులు మరియు స్థానిక క్రీడాభిమానులు సుమన శ్రీ విజయాన్ని అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ప్రజలకు సేవా చేయడం నా లక్ష్యం ఎడవల్లి కృష్ణ...

- ఉమ్మడి ఖమ్మం జిల్లా లయన్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్స్, సెక్రటరీస్ ఏర్పాటు
- ముఖ్య అతిథిగా గవర్నర్ కేవీ ప్రసాద్

కొత్తగూడెం, జూన్ 14 ప్రభాతవార్త:





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం స్థానిక సూర్య ప్యాలెస్ హోటల్ లో లయన్ ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో లయన్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్, సెక్రటరీస్,ట్రెజర్స్, స్వాలింగ్ కార్యక్రమము ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమములో ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుబై క్లబ్స్ నుండి ప్రెసిడెంట్స్, సెక్రెటరీస్, ట్రెజర్స్ మరియు ఆర్ సి,జడ్సి,పి.డి.జి లు తదితరులు పాల్గొని కార్యక్రమములు విజయవంతం చేయడం జరిగింది ముఖ్య అతిథిగా గవర్నర్ కేవీ ప్రసాద్ పాల్గొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి కాబోయే వి.డి.జి 1 యం.ప్రభాకర్ రెడ్డి, వి.డి.జీ 2 ఎడవల్లి కృష్ణ, వి.డి.జి 3 లగడపాటి ప్రభాకర్ లు మాట్లాడుతూ... లయన్స్ క్లబ్ లో ఉండి సేవ చేయడం చాలా సంతోషంగా ఉందని, ప్రజా సేవ చేయడంలో ఉన్న ఆనందం మరి ఎక్కడ దొరకదు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో. ఉన్న అన్ని క్లబ్స్ నీ అభివృద్ధికి కృషి చేస్తామని,అందరూ కూడా లయనిజంలో ఉండి సేవ మార్గం గా ముందుకు నడవాలని సేవా చేసే ప్రతి క్లబ్ కి కూడా పది వేల రూపాయలు ఇస్తామని ఎడవల్లి తెలిపారు. లయన్స్ క్లబ్ లో నంబర్ గా చేరండి ప్రజలకు సేవా చేయండి లయన్స్ లో చేరే వారు గవర్నమెంట్ ఉద్యోగి అయిన కానీ ఏమి ఇబ్బంది ఉండదని కొందరు ఉద్యోగులు వెనుక అడుగు వేస్తున్నారని, అలా కాకుండా సేవా చేసే మంచి మనసు ఉండి ముందుకు రావాలని,ఇప్పటికే నిను అనేక సేవా కార్యక్రమాలు చేసి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి కష్టాల్లో తోడుగా ఉంటూ ముందుకు సాగుతున్నాను, తాను రాబోవు రోజుల్లో లయన్స్ క్లబ్ అంటే ఏవిధంగా సేవా లో ముందు ఉంటుందో చూపిస్తానని ఎడవల్లి కృష్ణ, ప్రభాకర్ రెడ్డి, ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమములో వైస్ గవర్నర్ 1, సతీష్ కుమార్, పి.డి.జి లు మోహన్ రెడ్డి, శివ ప్రసాద్, కోటేశ్వరరావు, గోపాల్ రెడ్డి, రాఘవరెడ్డి, జి.ఎల్.టి కో ఆర్డినేటర్స్ శివ శంకర్, ఆర్.సి, జెడ్సి,డీసీ లు రాయల శాంతయ్య, పితాని సత్యనారాయణ, జె.బి మోహన్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




## వ్యవసాయ పనులను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలి...

- నాణ్యమైన విత్తనాలను మాత్రమే ఉపయోగించాలి
- రైతులకు వ్యవసాయ శాఖ అధికారి బాబురావు సూచనలు

కొత్తగూడెం, జూన్ 14 ప్రభాతవార్త:

జిల్లా రైతులు ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఖరీఫ్ సీజన్ వ్యవసాయ పనులను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని వ్యవసాయ శాఖ అధికారి బాబురావు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో జూన్ 8వ తేదీ నాటికి నైరుతి రుతుపవనాలు పూర్తిగా విస్తరించడంతో రానున్న రోజుల్లో సాధారణం నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. వర్షాధార పంటల సాగుకు అనుకూల పరిస్థితులు నెలకొన్నందున రైతులు పత్తి, సోయాబీన్, మొక్కజొన్న, జొన్న, కంది, పెసర, మినుము, ఆముదం వంటి పంటల సాగుకు సిద్ధం కావాలని సూచించారు. విత్తనాల ఎంపికలో ధృవీకరించబడిన, నాణ్యమైన విత్తనాలను మాత్రమే ఉపయోగించాలని తెలిపారు. పొలాల్లో అధిక తేమ లేకుండా నీరు నిల్వ కాకుండా కాలువలు ఏర్పాటు చేయాలని, నేలలో తగిన తేమ ఉన్నప్పుడే విత్తనాలు వేయాలని సూచించారు. కృష్ణా జిల్లాలో సాధారణం కంటే తక్కువ, ములుగు జిల్లాలో అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సాగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. చెరువులు, కుంటలు, ఇతర నీటి వనరులను శుభ్రపరచి వర్షపు నీటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉరుములు, మెరుపులు సంభవించే సమయంలో చెట్ల కింద, విద్యుత్ స్తంభాల సమీపంలో నిలబడరాదని, పశువులను కూడా అక్కడ ఉంచరాదని రైతులకు హెచ్చరించారు. వేరుశనగ, సోయాబీన్, జొన్న, పెసర, కంది, మినుము వంటి పంటల విత్తనాలను విత్తే ముందు శాస్త్రీయ పద్ధతిలో విత్తన శుద్ధి చేయడం ద్వారా ప్రారంభ దశలో వచ్చే వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. వరి నారుమళ్ల కోసం నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకొని, తెలంగాణ సోనా (ఆర్ఎన్ఆర్15048) వంటి అధిక దిగుబడి రకాలను వినియోగించాలని సూచించారు. వాతావరణ శాఖ జారీ చేసే సూచనలు, హెచ్చరికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకుని సాగు పనులు చేపట్టాలని రైతులకు వ్యవసాయ శాఖ అధికారి బాబురావు విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణలో "కమలం" జెండా ఎగరాలి...

- ఇందుకోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా కృషి చేయాలి
- కేంద్రం పథకాలను గడపగడపకు చేర్చాలి...
- రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై బీజేపీ నేతల ధ్వజం
- విలేకరుల సమావేశంలో బీజేపీ నేతలు ఉదయ్, ప్రతాప్, బైరెడ్డి పిలుపు

కొత్తగూడెం, జూన్ 14 ప్రభాతవార్త:



రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరేసేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు ఉదయ్ ప్రతాప్, బైరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. "ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రతి గడపకు చేర్చాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉంది. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర పథకాలకు పేర్లు మార్చి తమవిగా ప్రచారం చేసుకుంటోంది. ఈ వాస్తవాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి" అని ఉదయ్ ప్రతాప్ అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని బైరెడ్డి ఆరోపించారు. "ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోంది. శాంతిభద్రతలు క్షీ ణించాయి. రైతులు, నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అప్పుల కుప్పగా మారిన రాష్ట్రాన్ని గాడిన పెట్టే సామర్థ్యం ఒక్క బీజేపీకే ఉంది" అని ఆయన విమర్శించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటేందుకు బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని ఇరువురు నేతలు సూచించారు. "గ్రామ గ్రామాన పార్టీ జెండా రెపరెపలాడాలి. ప్రతి కార్యకర్త ప్రజా సమస్యలపై పోరాడాలి" అని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

భద్రాచలం రోడ్‌సత్తుపల్లి రైల్వే లైన్ ని పూర్తి చేసిన ఘనత కేంద్రంలో ఉన్నటువంటి భారతీయ జనతా పార్టీ సర్కార్ అని, ఉజ్వల యోజన ప్రధానమంత్రి సడక్ యోజన అలాగే ఆయుష్మాన్ భారత్ మరియు గరీబ్ కళ్యాణ్ యోజన, మేకిన్ ఇండియా డిజిటల్ ఇండియా స్టాండప్ ఇండియా తదితర పథకాల గురించి వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ఆయుష్మాన్ భారత్ అనే ఒక పథకాన్ని అమలు పరచడంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలియజేశారు. దక్షి ణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచల రాముడి గుడికి 98 కోట్ల రూపాయలు ఖర్చు చేసిన ఘనత కేంద్రంలో ఉన్నటువంటి భారతీయ జనతా పార్టీ సర్కార్, మోదీ చొరవ అని తెలియపరిచారు. ఆ రోజున అధికారంలో ఉన్నటువంటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం గానీ, ఇప్పుడు అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం గానీ భద్రాచల రాముని పట్టించుకున్న పాపాన లేదు అని తెలియపరిచారు మరి ముఖ్యంగా పారిశ్రామిక ప్రాంతమైనటువంటి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కి కేంద్ర ప్రభుత్వం గత పాలకుల కంటే కూడాను ఎంతో ప్రోత్సహిస్తుందని తెలియజేశారు.

### - ముగ్గురు మంత్రులు ఉన్నా ఏం లాభం...


ఇదే ఉమ్మడి జిల్లాకు సంబంధించి ముగ్గురు మంత్రులు ఉన్నా కూడా జిల్లాకి ఎలాంటి అభివృద్ధి పనులు చేయడం లేదని చేయకపోగా అదే పనిగా భారతీయ జనతా పార్టీని విమర్శిస్తూ పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలు మాత్రమే చేస్తున్నారని ప్రజల సంక్షేమాన్ని దేశ అభివృద్ధిని, రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేసారని తెలియజేశారు మరియు ముఖ్యంగా బీజేపీని విమర్శించే ప్రభుత్వాలు ఏ విధంగా అధికారానికి దూరమయ్యాయి. ఈ సందర్భంగా తెలియజేశారు. ముఖ్యంగా రాబోవు రోజులలో కచ్చితంగా భారతీయ జనతా పార్టీ తెలంగాణలో అధికారంలోకి వస్తుందని ప్రగాఢ విశ్వాసాన్ని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు చెరుకు భాగ్యలక్ష్మి మ జిల్లా ప్రధాన కార్యదర్శి జాటోత్ వెంకన్న నాయక్ భోగి కృష్ణ పుణ్యం భిక్షపతి కార్యదర్శులు తుం పూరి శివ మరియు పుణ్యా నాయక్ ఎస్ఐఆర్ కన్వీనర్ మోహనకృష్ణ మీడియా కన్వీనర్ రామారావు జిల్లా కార్యాలయ కార్యదర్శి దురిశెట్టి కుమార్ మహిళా నాయకురాలు సముద్రాల గాయత్రి మరియు పద్మ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి జిల్లాలో భూకంపం

- భయాందోళన చెందిన ప్రజలు

కొత్తగూడెం, జూన్ 14 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆదివారం తెల్లవారు జామున స్వల్ప భూకంపం సంభవించింది. అందరు గాఢ నిద్రలో ఉండగా ఉదయం 2,గంటల 26,సెకన్ల సమయంలో ఆకస్మికంగా భూమి కంపించినట్లు అనిపించడంతో ప్రజలు భయాందోళన చెందారు. ఒక్కసారిగా మెలుకువ వచ్చిన వారు ఏం జరిగిందని ఇంటి నుంచి బయటికి పరుగు తీశారు. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 3.8గా నమోదైంది. కొన్ని ప్రాంతాల్లో స్వల్ప ప్రకంపనలు అనుభవించిన ప్రజలు ఒక్కసారిగా ఇళ్ల నుంచి బయటకు వచ్చారు. ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.







## ధాన్యం సేకరణలో దేశంలోనే తెలంగాణ టాప్

- డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల

పాల్వంచ టౌన్, జూన్ 14 ప్రభాతవార్త:



వేసవిలో వరి ధాన్యం సేకరణలో తెలంగాణా రాష్ట్రం భారతదేశంలోనే మొదటిదిగా నిలిచిందని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. భారతదేశపు అన్నపూర్ణగా మన తెలంగాణా రాష్ట్రం మరొకసారి రుజువు చేసిందని అన్నారు. ధాన్యం సేకరణలో 202526 ఆర్థిక సంవత్సరంలో 150 లక్షల టన్నుల వరి కొనుగోలు చేసి రికార్డు సాధించిందన్నారు. రాష్ట్రంలో మొత్తం 8,575 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, సుమారు 27 లక్షల మంది రైతుల ద్వారా వారి ఖాతాల్లో 35,537 కోట్ల రూపాయలు జమ చేసిందని కొత్వాల అన్నారు. వరి కొనుగోలు నుండి రవాణా, నిల్వ, మిల్లింగ్, చెల్లింపుల విషయాల్లో ప్రతి దశలో సమన్వయంతో అధికారులు పని చేసి శరవేగంగా కేవలం 4872 గంటల్లోనే రైతులకు తమ పంటకు తగిన విలువను పొందేలా కృషి చేశారన్నారు. తెలంగాణా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతు సంక్షేమంపై అత్యంత చిత్తశుద్ధి ఉందని కొత్వాల అన్నారు. రైతులు సంతోషంగా వుంటేనే తెలంగాణా రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రజలు తెలంగాణాలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల కోరారు.

# నకిలీ పత్తి విత్తనాలు సరఫరా చేస్తే పీడీ యాక్ట్ కేసు నమోదు చేయాలి...

**- మార్క్ ఫెడ్ మొక్కజొన్నల డబ్బులు ఖాతాలో జమ చేయాలి**

**- రైతులకు యూరియా ముందస్తుగా నిలవలు చేయాలి**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు**



**చింతకాని ప్రభాతవార్త జూన్ 14:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విత్తనాలు తయారు చేసే కంపెనీల పై ఆంక్షలు విధించాలని గుర్తింపు పొందిన విత్తన సంస్థలకు మాత్రమే అనుమతులు ఇవ్వాలని, నకిలీ విత్తనాలు సరఫరా చేసే కంపెనీలపై పీడీ యాక్ట్ కేసు నమోదు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు.. ఆదివారంమండల కేంద్రంలోని రాయల వీరయ్య భవనం లో పార్టీ మండల కమిటీ సమావేశం తోటకూరి వెంకట నరసయ్య అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతున్న ఎక్కువ శాతం నకిలీ విత్తనాలు తయారు చేసి రైతుల్ని నిలువున ముంచేస్తున్నారని గతంలో నాసిరక విత్తనాలు వాడటం వలన దిగుబడి రాక రైతుల పూర్తిస్థాయిలో నష్టపోయి పురుగులు కీటకాలు ఎక్కువగా ప్రత్యక్షమై పంట దిగుబడి తగ్గిపోయిందన్నారు. నాసిరకం కంపెనీలపై దృష్టి పెట్టి వాటిని అరికట్టాలన్నారు అంతే కాకుండా మార్కెట్ కొనుగోలు కేంద్రంలో ఏర్పాటు చేసి రెండు నెలలు పూర్తయితున్న కానీ మొక్కజొన్నలు అమ్ముకున్న రైతులు ఖాతాలలో డబ్బులు జమ కాలేదని తక్షణమే జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో ఎన్నడు లేని విధంగా గత సీజన్లో రైతులు యూరియా కొరకు చాలా అవస్థలు పడిన పరిస్థితి చూశామన్నారు అలాంటి పరిస్థితి కాకుండా ప్రభుత్వం ముందస్తుగా ఈ వ్యవసాయ సీజన్లో రైతులకు యూరియా అందుబాటులో ఉంచాలని కోరారు రైతంగానికి ఎక్కువ శాతం ప్రాముఖ్యత ఇస్తేనే ఏ ప్రభుత్వమైనా ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం డివిజన్ కార్యదర్శి మడుగుల్లి గోపాలరావు వత్సవాయి జానకి రాములు, దేశ బోయిన ఉపేందర్ మధిర డివిజన్ కమిటీ సభ్యులు ఆలస్యం రవి ,మడుపల్లి కిరణ్ బాబు, మండల కమిటీ సభ్యులు, శాఖా కార్యదర్శులు కాటబత్తిని వీరబాబు లింగం కోటి వాకా సీతారామిరెడ్డి, గడ్డం రమణ కోటేశ్వరరావు నన్నక కృష్ణమూర్తి జల్లేపల్లి పుల్లయ్య రౌతు అప్పారావు ఓబిన బోయిన అచ్చయ్య బల్లి వీరయ్య పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సర్ పేరు తో అర్హులైన ఓటర్ల తొలగింపుకు కుట్ర

**- ప్రజలు పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలి**

**- ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను**

**వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ తీర్మానం**

**మధిర జూన్ 14 ప్రభాతవార్త :** ఓటర్ల జాబితా సవరణ పేరుతో కేంద్ర





ప్రభుత్వం అర్హులైన ఓటర్ల ను జాబితా నుండి తొలగించేందుకు సిద్ధమైందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాల దుర్గాప్రసాద్, పిసిసి సభ్యులు లోకేష్ యాదవ్ లు పేర్కొన్నారు. ఆదివారం మధిర నియోజకవర్గ పరిధిలో సర్ ను వ్యతిరేకిస్తూ, బి ఎల్ వో లకు ప్రత్యేక శిక్షణ అవగాహన సమావేశాన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్ పట్టణ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర ఆధ్వర్యంలో స్థానిక రెడ్డి కళ్యాణ మండపంలో నిర్వహించారు. డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ వైఖరి వలన ప్రధానంగా ఆ పార్టీకి వ్యతిరేకంగా ఉన్న వారి ఓట్ల తొలగింపు కు అవకాశం ఉన్నదని పరోక్షంగా అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు అవసరమైన సూచనలను అందిస్తూ బిఎల్ఓ ల ద్వారా నమోదు ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా సైనికుల లా పనిచేయాలని అన్నారు. సర్ విషయంలో నియోజకవర్గంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలను ప్రతి ఒక్క కార్యకర్త తూచా తప్పకుండా పాటించాలని ఆయన శ్రేణులను కోరారు.రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ ద్వారా రాష్ట్రంలో దేశవ్యాప్తంగా ఓటర్లను తొలగింపు ప్రక్రియకు బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం కుట్రపూరితంగా ఎన్నికల సంఘం ద్వారా నిర్ణయంను అమలు చేస్తున్నదని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడైన పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు. దీనిపై బిఎల్ఎ లు అప్రమత్తంగా ఉండాలన్నారురాజకీయ ప్రయోజనాల కోసం బిజెపి ప్రభుత్వం ఓటర్ల జాబితాలో మార్పులు చేయాలనే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని రాయల స్పష్టం చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ పేర్లు ఓటర్ల జాబితాలో ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని సూచించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఓటు చోరీ సీటు చోరీ కార్యక్రమం చేపట్టిందని సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అన్నారు.ఓటర్ల జాబితాలలో కీలకమైన ప్రత్యేక సమగ్ర సవరణ సమీపిస్తున్న తరుణం లో పిసిసి ద్వారా కీలకమైన సూచనలు సలహాలు బి ఎల్ ఓ లకు పిసిసి అధికార ప్రతినిధి లోకేశ్ యాదవ్ అందజేశారు. ప్రతి ఒక్క బిఎల్ఓ అప్రమత్తంగా ఉండాలంతోపాటు ఓటర్ల నమోదులను స్వీయ పర్యవేక్షణ పరిశీలన చేయాలని కోరారు. అనంతరంటీ పిసిసి ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై రూపొందించిన ప్రత్యేక బుక్లెట్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లు బండారు నరసింహారావు,అంబటి వెంకటేశ్వరరావు, బొగ్గుల వెంకటేశ్వరరెడ్డి, జిల్లా నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కర్నాటి రామారావు ,పులిబండ్ల చిట్టిబాబు,మాజీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్,మిరియాల రమణ గుప్తా, రంగా హనుమంతరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**- నేడు డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు**

డిప్యూటీ సీఎం మల్లు పార్టీ విక్రమార్క జన్మదిన వేడుకలు సోమవారం గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని నూతి కోరారు. కాగా మండల పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో ప్రత్యేక కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్రమాలు రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని మండల పట్టణ అధ్యక్షులు తెలిపారు.

# ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ఎన్నిక

**అధ్యక్షులుగా పేరూరి అశోక్ కుమార్**



**హుజూర్ నగర్ టౌన్, జూన్ 14, ప్రభాతవార్త :** హుజూర్ నగర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ నియామకం కోసం ఆదివారం హుజూర్ నగర్ లో నిర్వహించిన ఎన్నికలలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు గా పేరూరీ అశోక్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా, చిల్లంచర్ల ఆనంద్ కోశాధికారి గా వరగాని శ్రీనివాస్ లు ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక నిర్వహ ణకు రాష్ట్ర కార్యదర్శి మాశెట్టి అనంతరాములు ముఖ్యఅతిథిగా హాజరు కాగా నాయకులు పెను గొండ శ్రీనివాస్, కనుమర్లపూడి రామారావు, గెల్లి విద్యాసాగర్, గెల్లీ రంగారావు, మట్టపల్లి వెంకట్ నారా యణ, ఒరుగంటి నాగేశ్వరరావు, కరాలపాటి పాపారావు, కామిశెట్టి శేఖర్, పారేపల్లి నరసింహారావు, ఒరుగంటి మట్టయ్య, చేపూరి లక్ష్మ ణరావు, అనంతరాములు, ఊరే శ్రీనివాస్, కొత్త రవి, పెండాల నాగ రాజు, మాధవ్, జూలకంటి సత్య నారాయణ, కొత్త శ్రీనివాస్, సింగి రికొండ శ్రీనివాస్, తమ్మన సుజాత, వి.చంద్రశేఖర్, వంకాయల శ్రీనివా స్, వరగాని గణేష్, సోమిశెట్టి సురే ష్, గుండా గోపి తదితరులు పాల్గొ న్నారు.




# రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం

**ఏడాదిలోపే దెబ్బతిన్న శ్రీనగర్-మల్లారెడ్డిపల్లె రహదారి...**

**ప్రజాధనం వృథా..**

**నాసిరకం పనులతో ప్రజలకు ఇబ్బందులు...**

**వాడు వదిలేసిన నాణ్యత ప్రమాణాలు....**

**మల్లంపల్లి, ప్రభాతవార్త:** ప్రజల రవాణా సౌకర్యాల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్షల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన శ్రీనగర్ నుండి మల్లారెడ్డిపల్లె వరకు రహదారి నిర్మించి ఏడాది కూడా పూర్తికాకముందే దెబ్బతినడం స్థానిక ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి కారణమైంది. రోడ్డు నిర్మాణ పనులు ఇటీవలే పూర్తయ్యాయని, అయితే ఇప్పటికే అనేక చోట్ల గుంతలు ఏర్పడి, రోడ్డు పైపొర ఊడిపోవడం ప్రారంభమైందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను పాటించకపోవడం, నాసిరకం నిర్మాణ సామగ్రిని ఉపయోగించడం, పనుల పర్యవేక్షణలో అధికారుల నిర్లక్ష్యం వంటి కారణాల వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. రహదారి ప్రారంభమైన కొద్ది నెలలకే పలు చోట్ల పగుళ్లు ఏర్పడి, ప్రస్తుతం గుంతలతో ప్రమాద కరంగా మారిందని వారు తెలిపారు. ఈ రహదారిపై ప్రతిరోజూ విద్యా ర్థులు, రైతులు, ఉద్యోగులు, వ్యాపారులు పెద్ద సంఖ్యలో ప్రయాణి స్తుంటారు. రోడ్డు దెబ్బతినడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది. వర్షాకాలంలో గుంతల్లో నీరు నిలిచి ప్రమాదాలు జరిగే అవ కాశాలు మరింత పెరుగు తున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత కొద్ది సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో సరైన రోడ్డు లేక ఇబ్బంది పడ్డ ప్రజలు నూతనంగా రోడ్డు నిర్మాణం చేపట్టడంతో ఒకింత సంతోషం వ్యక్తం చేసిన నిర్మించిన కొద్ది కాలానికి ధ్వంసం అవ్వడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం అభివృద్ధి పనుల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుండగా, కొందరు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం మరియు నాణ్యత లోపాల కారణంగా ప్రజాధనం వృథా అవుతోందని గ్రామస్థులు విమర్శిస్తున్నారు. నిర్మాణ పనులు పూర్తయిన తర్వాత కూడా సంబంధిత శాఖ అధికారులు సరైన తనిఖీలు నిర్వహించకపోవడం వల్లే ఇలాంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు వెంటనే రహదారిని పరిశీలించి, నాణ్యత ప్రమాణాలు ఉల్లంఘించిన కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని, పూర్తి స్థాయిలో మరమ్మతులు చేపట్టి ప్రజలకు సురక్షితమైన రవాణా సౌకర్యం కల్పించాలని శ్రీనగర్, మల్లారెడ్డిపల్లె గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజాధనంతో చేపట్టే అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# మొహర్రం (పీర్ల పండుగ) ఉత్సవాలకు పలువురి ఆహ్వానం

**హుజూర్ నగర్ టౌన్, జూన్ 14, ప్రభాతవార్త :**

ఈనెల 16 నుంచి 26 వరకు జరిగే మొహరం ( పీర్ల పండుగ) ఉత్స వాలకు హాజరు కావాలని పీర్ల చావిడి నిర్వాహకులై న ముజావర్ షేక్ సైదా, కౌన్సిలర్ వల్లపుదాసు కృష్ణ గౌడ్ లు ఆదివా రం పట్టణంలోని పలువురు ప్రము ఖులను కలిసి ఉత్స వాల పత్రిక అందించి ఆహ్వానించారు. జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ అల్లం ప్రభాకర్ రెడ్డికి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి చరమంద రాజు, ఎస్సై సిహెచ్. నరేష్ లకు ఆహ్వాన ఉత్స వాల ఆహ్వాన పత్రిక ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రధాన ముజావర్ ఎస్కే సైదా కౌన్సిలర్ వల్లపు దాసు కృష్ణ గౌడ్ లు మాట్లాడుతూ హిందూ ముస్లిం అనే భేద భావం లేకుండా అన్ని వర్గాల ప్రజలు కలిసి తెలంగాణలో భక్తి శ్రద్ధలతో నిర్వ హించే పవిత్రమైన మొహర్రం (పీర్ల పండుగ) ఉత్స వాలు ఈ ఏడాది వైభవంగా నిర్వహించేందు కు అన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ ఉత్స వాల్లో ప్రతి ఒకరు పెద్ద సంఖ్య లో పాల్గొని పీర్ల ఉత్స వాలను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ముజావర్లు షేక్ మోయిన్, షేక్ నాగుల్ మీరా, షేక్ మీరా పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీ పోస్టుల భర్తీ కోసం అంతర్గత అభ్యర్థులకు వ్రాత పరీక్ష





**కొత్తగూడెం, జూన్ 14 ప్రభాతవార్త:**

సింగరేణి కాలరీస్ కంపెనీలో ఖాళీగా ఉన్న జూనియర్ కెమిస్ట్/ జూనియర్ టెక్నికల్ ఇన్స్పెక్టర్ -టి అండ్ ఎస్ గ్రేడ్‌డి పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేసేందుకు ఆదివారము సింగరేణి మహిళా డిగ్రీ, పిజి, జూనియర్ కళాశాలలో వ్రాత పరీక్ష నిర్వహించారు. జూనియర్ కెమిస్ట్/ జూనియర్ టెక్నికల్ ఇన్స్పెక్టర్ -టి అండ్ ఎస్ గ్రేడ్‌డి`17 ఖాళీలకు గాను అర్హులయిన ఖి695ఖి మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, ఖి642ఖి మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ వ్రాత పరీక్ష సెక్యూరిటీ, విజిలెన్స్, సెక్యూరిటీ సిబ్బంది పర్యవేక్షణలో, సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహించటం జరిగింది. సింగరేణి మహిళా డిగ్రీ పిజి, జూనియర్ కళాశాలలో జరిగిన ఈ పరీక్షను జిఎం(పర్సనల్) ఈఈ ఆర్‌సి ఏ.జే.ఎం మురళీధర రావు, ఏజిఎం(విజిలెన్స్) ఎస్.వి.మురళీధర రాజులు పర్యవేక్షి ంచి, పరీక్ష పూర్తిగా మెరిట్ పై ఆధారపడి ఉంటుందని, దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని, వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు. ఈ పరీక్ష ఫలితాలు ఆదివారం రాత్రి నుంచే సింగరేణి వెబ్ సైట్, సింగరేణి ప్రధాన కార్యాలయ ముఖద్వారం వద్ద నోటీస్ బోర్డుద్వారా తెలియజేయటం జరుగుతుందని తెలిపారు. ఈ పరీక్ష నిర్వహణ పరిశీలనలో డిజిఎం(పర్సనల్) పి.వేణు గోపాల రావు, పర్సనల్ మేనేజర్ బి.సమ్మయ్య, డివై.పిఎం లు డి.నాగేశ్వర రావు, కే.సంతోష్ కుమార్, విజిలెన్స్ ఆఫీసర్స్ ఎస్‌డి.షాకిర్ మొహినుద్దీన్, ఎండి.హాషిం పాషా, సింగరేణి మహిళా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ టి.సంధ్యా రాణి, డిగ్రీ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ జి.మంజుల, ఇతర అధికారులు, విజిలెన్స్ సెక్యూరిటీ సిబ్బంది, రిక్రూట్మెంట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# సీఎం పంపిన లేఖ, పుష్పగుచ్ఛం అందుకోవడం సంతోషకరం

**- జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు**

**- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**కొత్తగూడెం, జూన్ 14 ప్రభాతవార్త:**

జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంపిన లేఖ, పుష్పగుచ్ఛం అందుకోవడం సంతోషకరమని, తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కూనంనేని సాంబశివరావు జన్మదినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నుంచి శుభాకాంక్షలు తెలుపుతూ రాసిన లేఖతో పాటు పుష్పగుచ్ఛాన్ని ఆదివారం హైదరాబాద్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూం భవన్‌కు పంపారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చూపిన గౌరవానికి, ఆదరానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా తనపై ఆదరాభిమానాలు చూపిస్తూ ఫోన్లు, సామాజిక మాధ్యమాలు, ప్రత్యక్షంగా తరలివచ్చి జన్మదిన శుభాకాంక్షలు అందించిన పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, రాజకీయ నాయకులు, కార్యకర్తలు ప్రతిఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ ప్రజా సేవలో నిరంతరం ఉంటూ ప్రజా పక్షాన పోరాటాలు కొనసాగిస్తానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.






# పారిశుద్ధ్య కార్మికుడు శేషు అకాల మరణం అత్యంత బాధాకరం

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్**

**కొత్తగూడెం టౌన్, జూన్ 14 ప్రభాతవార్త:**

పారిశుద్ధ్య కార్మికుడు గూడూరు శేషు అకాల మరణం అత్యంత బాధాకరమని, సమాజ ఆరోగ్య రక్షణ కోసం శ్రమించే కార్మికులను అన్ని విధాలా ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై, మున్సిపల్ అధికారులపై ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్ అన్నారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పారిశుద్ధ్య రిక్షా కార్మికుడిగా పనిచేస్తున్న 56వ డివిజన్ గాజులరాజం బస్తీకి చెందిన గూడూరు శేషు (46) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న సాబీర్ పాషా, మూడ్ గణేష్ లు అక్కడికి చేరుకుని నాగయ్య భౌతికకాయాన్ని సందర్శించి, మృతదేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. శేషు మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికుడిగా ఎంతో నిబద్ధతతో, అలసట లేకుండా ప్రజా సేవలో పనిచేసిన వ్యక్తి అని కొనియాడారు. ఆయన మృతి కుటుంబానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం



చేశారు. తక్షణమే ప్రభుత్వం, మున్సిపల్ యంత్రాంగం స్పందించి బాధిత కార్మిక కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా ప్రకటించి, అన్ని విధాలా అండగా నిలవాలని డిమాండ్ చేశారు. నివాళులర్పించినవారిలో సిపిఐ పట్టణ నాయకులు మొహమ్మద్ యూసుఫ్, గడ్డం సతీష్ కుమార్, ప్రభాకర్, కార్పొరేటర్ గడ్డం శాంతిప్రియ తదితరులు వున్నారు.

# బోధ అశోక్ కుమార్ దశ దిన కర్మల్లో పాల్గొన్న కొత్వాల...

**పాల్వంచ టౌన్, జూన్ 14 ప్రభాతవార్త:**

భాగ్యలక్ష్మి ఐటీఐ కరస్పాండెంట్ బోధ అశోక్ కుమార్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆదివారం ఆయన దశదినకర్మ సందర్భంగా డీసీఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు, కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. పాత పాల్వంచ కు చెందిన దగ్గుబాటి యలమంద ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆయన దశదినకర్మ సందర్భంగా కొత్వాల పాల్గొని, సంతాపం, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యావేత్త చావా లక్ష్మీనారాయణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొండం వెంకన్న, అశోక్, కుటుంబ సభ్యులు బోధ హరిబాబు, బోధ రాంబాబు, బోధ రవి, బోధ విజయ్, ఆర్.టి.ఎ.ఏజెంట్ శ్రీనివాసరావు, సుంకర రంగారావు, రంజిత్, శ్రీను, ముదిరాజ్ సంఘం నాయకులు యడ్ల ముత్యం, పోతురాజు ప్రసాద్, బూసి శ్రీను, తిరుమల రావు, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.






**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# టీబీజీకేఎస్ పోరాట ఫలితమే...

**- ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఏడాది జీతం నష్టపోయిన కార్మికుల పిల్లలు**

**- 330 మందికి అపాయింట్మెంట్ లెటర్లు సంతోషం...**

**- టీబీజీకేఎస్ ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ**

**కొత్తగూడెం, జూన్ 14 ప్రభాతవార్త:**



టీబీజీకేఎస్ యూనియన్ అనేక పర్యాయాలు మైన్స్ మీద డిపార్ట్మెంట్స్ మీద జిఎం ఆఫీస్ ల ముందు నల్ల బ్యాడ్జీలు పెట్టుకొని నిరసన తెలియజేసి మెమోరాండాలు ఇవ్వడం, ప్రకటన వెలువరిస్తూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు హరీష్ రావు సింగరేణి పర్యటన వల్ల కార్మికుల పిల్లలకు 330 మందికి సింగరేణి అపాయింట్మెంట్ లెటర్లు ఇచ్చినందుకు సంతోషంగా ఉందని టీబీజీకేఎస్ ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ అన్నారు. హరీష్ రావు సింగరేణి పర్యటనలో ప్రభుత్వం సింగరేణిలో చేస్తున్న అనేక అవకతవకలను బయట పెడుతూ కార్మికుల సంక్షేమానికి సింగరేణి అభివృద్ధికి ఖర్చు పెట్టాల్సిన సంపదను అన్యాక్రాంతం చేస్తున్నరాని బయట పెడుతూ, కేసీఆర్ ఇచ్చిన కారుణ్య నియామకాల ద్వారా అన్ఫిట్ అయిన వారికి పిల్లలకు నియామక పత్రాలు ఇవ్వండి అని మెడికల్ బోర్డుని నిర్వహించాలని చెప్పడం జరిగిందన్నారు. హరీష్ రావు టీబీజీకేఎస్ యూనియన్ ప్రభుత్వాన్ని ఎండ కొడుతున్న క్రమంలో ఈ నియామక పత్రాలు ఇవ్వడం జరిగిందని చెప్పారు. గతంలో టీబీజీకేఎస్ బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్ననాడు ఎక్కడి వారికి అక్కడే జిఎం ఆఫీస్ లోనే జిఎం నియామక పత్రాలు ఇచ్చేవారని, కానీ వీరి హంగు ఆర్భాటాలకు కార్మికుల పిల్లలు దాదాపు సంవత్సరం జీతం నష్టపోయారని, డిప్యూటీ సీఎం శనివారం పెట్టిన మీటింగులో ఏమి జరిగిందో ఎవరూ చెప్పడం లేదన్నారు. పెద్ద పెద్ద హోర్డింగుల తో ఆర్భాటాలతో ప్రచారం చేశారని, సింగరేణి కార్మికులు కూడా ఎన్ని వరాలు కురిపిస్తాడో అని ఎదురుచూశారు కానీ, ఏమి చెప్పకుండానే సభ ముగించడం అందర్నీ నిరాశకు గురి చేసిందని అన్నారు. పెర్క్స్ పై టాక్స్ రిటర్న్ ఇవ్వక పాయె... 250గజాల ఇంటి స్థలం ఎన్నికల ముందు ఇస్తాం అని చెప్పి ఇప్పటికీ చెప్పి రెండున్నర సంవత్సరాలు అయినా ఇవ్వక పాయె... వడ్డీ లేని ఇంటి రుణం 30 లక్షలు ఇస్తాం అని చెప్పి ఇప్పటికీ ఇవ్వక పాయె అని ఎద్దేవా చేసారు. మెడికల్ బోర్డు ప్రతీ నెల రెండు పెడతామని స్పష్టమైన హామీ కూడా ఇవ్వలేదని, మారుపేరుల సమస్యను పరిష్కరిస్తాము అని కూడా చెప్పలేదని, లాభాల వాటా గురించి ఒక్క మాటైనా లేదని, ఈ మీటింగు తో కార్మికులకు ఒరిగింది ఏమిటో, మన కంపెనీకి ఖర్చు తప్ప ఇంకేమి లేదని, ఇప్పటికైనా మెడికల్ బోర్డు నిర్వహించి కార్మికుల పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని టీబీజీకేఎస్ ద్వారా కోరుతున్నానని అన్నారు.

# ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 14:

మణుగూరు మండలం పగిడేరు గ్రామానికి చెందిన ఉల్లోజు భారతి నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ఆదివారం పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల పేద ప్రజల సొంత ఇంటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ వసతి కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్, మాజీ సర్పంచ్ తాటి భిక్షం, కట్టా నరసయ్య, తమ్మిశెట్టి సాంబ, బూర్గుల సైదులు, సత్యనారాయణ, వెంకటేష్, బాబు, నరేష్, గంగయ్య, రాములు, మహేష్, దేగల కృష్ణా రావు, గ్రామ ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# బాలుర వసతి గృహంలో అడ్మిషన్ల ప్రారంభం

- 3 నుంచి 10వ తరగతి వరకు ప్రవేశాలు
- ఉచిత వసతి, భోజన సౌకర్యాలు
- సంక్షేమ అధికారి సతీష్

పినపాక, ప్రభాతవార్త, జూన్ 14:

మండల కేంద్రం పినపాక లోని తెలంగాణ ప్రభుత్వ షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ బాలుర వసతి గృహంలో నూతన విద్యా సంవత్సరానికి గానూ అడ్మిషన్ల ప్రక్రియ అధికారికంగా ప్రారంభమైందని వసతి గృహ సంక్షేమ అధికారి సతీష్ ఒక ప్రకటన విడుదల చేశారు. అర్హులైన పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుకునే బాలురందరూ ఈ వసతి గృహంలో చేరడానికి అర్హులని తెలిపారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతిరోజూ పౌష్టికాహారంతో కూడిన భోజనం, సురక్షితమైన తాగునీరు, ఉచిత వసతి కల్పించబడుతుందని అధికారులు తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇది ఎంతో మేలు చేకూరుస్తుంద9న్నారు. విద్యార్థి ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతి, 4 పాస్‌పోర్ట్ సైజ్ కలర్ ఫోటోలు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, పాఠశాల బోనఫైడ్ / స్టడీ సర్టిఫికేట్ తో సంప్రదించాలని కోరారు. ప్రవేశాలు పరిమితంగానే ఉన్నందున, ఆసక్తి గల తల్లిదండ్రులు తమ పిల్లల వివరాలతో అవసరమైన సర్టిఫికేట్లతో సకాలంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాల కొరకు కార్యాలయ వేళల్లో 9492101442 ను సంప్రదించాలని అయన కోరారు.

# పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన సివిల్ సప్లై డీటీ మైపతి రాజేశ్వరరావు

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 14:




అశ్వాపురం మండలంలో డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన మైపతి రాజేశ్వరరావు ఇటీవల సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్‌గా మణుగూరుకు బదిలీ కావడంతో ఆదివారం మణుగూరుల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు ప్రజల సమస్యల పరిష్కారంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# హెచ్ డబ్ల్యూపిఎం హాస్పటల్‌లో రక్తదాన శిబిరం

- పునర్జన్మనిచ్చే దివ్యమైన ప్రక్రియ రక్తదానం
- హెచ్‌డబ్ల్యూపిఎం సిజిఎం జి.శ్రీనివాస్

అశ్వాపురం, ప్రభాతవార్త, జూన్ 14:





ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా, భద్రాచలం ఏరియా హాస్పిటల్ సహకారంతో హెచ్ డబ్ల్యూపిఎం హాస్పిటల్ లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హెచ్ డబ్ల్యూపిఎం సిజిఎం జి.శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ కార్యక్రమం సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో రక్తం అందక కొన్ని భయంకరమైన వ్యాధులతో నిత్యం కొంతమంది చనిపోతున్నారని, రక్తదానం అనేది ప్రాణాపాయం లో ఉన్న రోగులకు పునర్జన్మ నిచ్చే ఒక దివ్యమైన ప్రక్రియ అని, ప్రమాదాల బారిన పడిన వారికి, శస్త్ర చికిత్సలు చేయించుకుంటున్న వారికి క్యాన్సర్ బాధితులకు రక్తహీనత కలిగిన రోగులకు రక్తం చాలా అవసరమని, ప్రతిరోజూ అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక ఎంతోమంది మృత్యువాత పడుతున్నారని, స్వచ్ఛంద రక్తదానం ద్వారా ఈ కొరతను అధిగమించి ఎందరో ప్రాణాలను కాపాడవచ్చు అని వారు అన్నారు. ఈ రక్తదాన కార్యక్రమానికి విచ్చేసిన దాతలను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ వర్గాలకు చెందిన సుమారు 85 మంది పాల్గొని రక్తదానం చేసి ఈ శిబిరాన్ని విజయవంతం చేశారు. రక్తదానంపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిజిఎం జగన్నాథ్ శర్మ, ఓజా, సిఏవో లక్ష్మీ మ్రదేవి, డాక్టర్ మనీష్ శ్రీవాస్తవ, డాక్టర్ జయంతి శ్రీవాస్తవ, జ్యోతి రెడ్డి, రమేష్, కె.సోమయ్య, అజయ్ కుమార్, మెర్సీ, శిల్ప, భద్రాచలం ఏరియా హాస్పిటల్ డాక్టర్ సుప్రియ, చంద్రశేఖర్, శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కాలేజ్ - కూనవరం రైల్వే గేట్ రహదారి పనులు వెంటనే పూర్తి చేయాలి

- సిపిఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 14:



మణుగూరు ప్రభుత్వ జూనియర్ కాలేజ్ దగ్గర నుండి కూనవరం రైల్వే గేట్ వరకు సెంట్రల్ లైటింగ్‌తో కూడిన ఆధునిక రహదారి నిర్మాణానికి రూ.11 కోట్లు మంజూరు చేసినప్పటికీ, పనులు మధ్యలో నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు అన్నారు. ఆయన ఆదివారం విలేకరుల తో మాట్లాడారు. ప్రతిరోజూ విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, స్థానిక ప్రజలు ఈ రహదారిపై ప్రయాణిస్తున్నారని, పనులు అసంపూర్తిగా ఉండటంతో దుమ్ము, గుంతలు, ట్రాఫిక్ సమస్యల కారణంగా అనేక అవస్థలు పడుతున్నారని ఆయన తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, నిలిచిపోయిన రహదారి నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. కోట్ల రూపాయల ప్రజాధనంతో చేపట్టిన అభివృద్ధి పనులు ఆలస్యం కావడం బాధాకరమని, ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# గ్రామదేవతల ఆలయ పునర్నిర్మాణ పనులకు విరాళాలు అందజేత

హుజూర్ నగర్ రూరల్, జూన్14, ప్రభాతవార్త:



హుజూర్ నగర్ మండలం వేపలసింగారం మిట్టగూడెం గ్రామంలో గ్రామదేవతలైన మద్దిరావమ్మ ,ముత్యాలమ్మ ,అంకమ్మ ,పెద్దమ్మ దేవతల ఆలయాల జీర్ణోద్ధరణ పునర్నిర్మాణ పనులకు ఆదివారం గ్రామానికి చెందిన పలువురు విరాళాలు అందజేశారు. ముడెం గోపిరెడ్డి వెంకట్రావమ్మ ల జ్ఞాపకార్థం వారి కుమారుడు ముడం సరిత శ్రీనివాసరెడ్డి రూ.50వేలు, కర్పూరపు సైదిరెడ్డి జ్ఞాపకార్థం రామ కృష్ణారెడ్డి, సంధ్య లు రూ. 50 వేలు, తలపు రెడ్డి వెంకట్ రెడ్డి జ్ఞాపకార్థం శాంతిరెడ్డి శిరీష లు 25 వేల రూపాయలు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు విరాళాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చక్కర సైదమ్మ వీరారెడ్డి , ముడెం గోపిరెడ్డి , ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు ఉన్నారు.

# పొనుగోడులో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

గరిడేపల్లి, జూన్ 14, ప్రభాతవార్త :



మండలంలోని పొనుగోడు గ్రామంలో రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాల ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో మంజూరైన 20 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను ఆదివారం గ్రామ సర్పంచ్ కటకం వేణు ప్రారంభించారు. గ్రామంలో కనీస వసతులను కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు సర్పంచి వేణు తెలిపారు. మంత్రి సహకారంతో గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులను చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కటకం రమేష్, నేలపట్ల వెంకటేశ్వర్లు, కటకం లక్ష్మీనారాయణ, ఏడి పాల నాగమణి, చామకూరి గురుస్వామి, కటకం గోపయ్య తోపాటు వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన మేలురకం విత్తనాలు ద్వారా పంటలు అధిక దిగుబడులు

**మేళ్ళచెరువు జూన్ 14 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మేళ్ళచెరువులో ఆదివారం జరిగిన రైతుల సమావేశంలో మండల వ్యవసాయ అధికారి జాటోత్ పద్మ మాట్లాడుతూ రైతులంతా నాణ్యమైన మేలురకం విత్త నాలను ఎంపిక చేసుకోవాలని, నాణ్యమైన విత్తనాలతో పంటలు అధిక దిగుబడులు వస్తాయని తెలిపారు. నకిలీ విత్తనాలతో అప్రమత్తంగా ఉండాలని, నకిలీ విత్తనాల వల్ల అనేక నష్టాలు ఉన్నాయని అన్నారు. లైసెన్స్ కలిగియున్న విత్తనాల దుకాణముల డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని కొనుగోలు చేసిన వెంటనే బిల్లు తీసుకోవాలని పంట వచ్చేంతవరకు అట్టి బిల్లులను భద్రపరచాలని కోరారు. ప్రభుత్వము అనుమతి లేని నిషేధిత విత్తనాలు అమ్మకం చేయకూడదని అట్టి నకిలీ విత్తనాలు అమ్మినవారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని అన్నారు. సూపర్ ఎల్నినోతో వాతావరణం ప్రభావం వల్ల స్వల్పకాలిక వైర్లు, పంటలు మంచిదని విత్తనాల ఎంపికలో వ్యవసాయ శాఖ సలహాలు సూచ నలు పాటించాలని కోరారు. వరి విత్తనాలలో వరంగల్, జగిత్యాల, శ్రీరామ్, హెచ్.యం.టి., ఆర్.యన్.ఆర్., కె.యన్.యం., జె.జి.ఎ.యల్. విత్తనాలు నాణ్య వంతముగా ఉంటాయని అధిక దిగుబడులు వస్తాయని 25 కె.జీల విత్తనాలు 1025 రూపాయల ధర ఉంటుందని తెలిపారు.

# ఆదివాసీ విద్యార్థులకు ఆదర్శంగా నిలిచిన శరత్ చంద్ర

**- జాతీయ స్థాయిలో ప్రతిభ చాటుకుని ప్రతిష్ఠాత్మక సాంకేతిక విద్యాసంస్థలో ప్రవేశం**

**- టీఎస్ఏటిఎఫ్ ఆదివాసీ సహాయ వేదిక ఆధ్వర్యంలో ఘన సన్మానం**





ఇల్లందు, జూన్ 14, ప్రభాతవార్త: ఆదివాసీ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కృషి చేస్తే దేశస్థాయిలో ప్రతిభ కనబరచగలరని నిరూపించిన యువ ప్రతిభావంతుడు మోకాళ్ల శరత్ చంద్ర అని పలువురు వక్తలు కొనియాడారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం కొమరం భీం కాలనీలో ఆదివారం టి.ఎస్.ఏ.టి.ఎఫ్. మరియు ఆదివాసీ సహాయ వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన శరత్ చంద్రతో పాటు ఆయన తల్లిదండ్రులు మోహనరావు-స్వరూప దంపతులను ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఇటీవల నిర్వహించిన జాతీయ స్థాయి ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షలో శరత్ చంద్ర దేశవ్యాప్తంగా సాధారణ విభాగంలో 382వ స్థానం, షెడ్యూల్డ్ తెగల విభాగంలో 4వ స్థానం సాధించి, దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మక సాంకేతిక విద్యాసంస్థల్లో ఒకటైన ముంబై భారతీయ సాంకేతిక విద్యాసంస్థలో గణక యంత్ర శాస్త్ర విభాగంలో ప్రవేశానికి అర్హత సాధించారు. ఈ సందర్భంగా టి.ఎస్.ఏ.టి.ఎఫ్. రాష్ట్ర అధ్యక్షుడు మోకాళ్ల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కబ్బాకుల రవి మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు పోటీపడే పరీక్షలో అత్యున్నత స్థానం సాధించడం ఆదివాసీ సమాజానికి గర్వకారణమన్నారు. మన్యం ప్రాంతానికి చెందిన విద్యార్థి దేశంలోనే ప్రముఖ సాంకేతిక విద్యాసంస్థలో ప్రవేశం పొందడం విశేషమని పేర్కొన్నారు. శరత్ చంద్ర సాధించిన విజయం వెనుక ఆయన కృషి, పట్టుదలతో పాటు తల్లిదండ్రుల ప్రోత్సాహం కీలక పాత్ర పోషించిందని అన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకొని సమాజానికి సేవ చేసే వ్యక్తిగా ఎదగాలని ఆకాంక్షించారు. అలాగే ఆదివాసీ విద్యార్థులు శరత్ చంద్రను ఆదర్శంగా తీసుకుని విద్యారంగంలో ప్రతిభ కనబరచాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శాలువాతో సత్కరించి, జ్ఞాపిక అందజేసి, మిఠాయిలు పంచి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మోకాళ్ల శ్రీనివాసరావు - రాధ దంపతులు, కబ్బాకుల రవి, కుంజ కృష్ణ, ఉండం నాగేంద్రరావు, ఊకె కృష్ణ-రామేశ్వరి దంపతులు, కోడెం కృష్ణ-స్వరూప దంపతులు, తోలెం ఈశ్వర్, మోకాళ్ల కృష్ణార్జునరావు, గల్లిగా రాంబాబు, గీతపల్లి కృష్ణ, చుంచు రవీందర్, కల్తీ రామకృష్ణ, ఈసాల రాంబాబు, ఊకె పోచలయ్య, పాయం సర్వేశ్వరరావు, గుంపిడి చుక్కయ్య, కోర్స రాజేష్, సూర్నబాక వీరస్వామి, మోకాళ్ల భానుప్రసాద్, మోకాళ్ల సంజన, మోకాళ్ల అమ్ములు తదితరులు పాల్గొన్నారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

# మున్నూరుకాపు రాష్ట్ర కమిటీ ఎన్నికల సన్నహాలు

**- తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు అధ్యక్షులు డాక్టర్ కొండదేవయ్య పటేల్**

**- ప్రజాస్వామ్య పద్ధతిలో మున్నూరుకాపు పటేల్ సంఘం ఎన్నికలు**

**- లక్ష మంది మున్నూరుకాపు పటేల్‌లు ఎన్నికల్లో భాగస్వామ్యులు కావాలి**

సంగెం ప్రభాతవార్త:



మున్నూరుకాపు రాష్ట్ర కమిటీ ఎన్నికలు నిర్వహించేందుకు సన్నహాలు జరుగుతున్నాయని తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు పటేల్ అధ్యక్షులు డాక్టర్ కొండదేవయ్య పటేల్ పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా దేవయ్య పటేల్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో మున్నూరుకాపు సంఘ సమాజం ఐక్యత కోసం సామాజిక, సాధికరత, రాజకీయ ప్రధాన్యతను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో తెలంగాణ మున్నూరుకాపు సంఘం పటేల్ రాష్ట్ర కమిటీ అధ్యక్ష ఎన్నికలు త్వరలో నిర్వహించేందుకు సన్నహాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రాంలోని జిల్లా, నియోజకవర్గం, మండల, పట్టణ, గ్రామాల స్థాయి మున్నూరుకాపు సంఘాల ఆధ్వర్యంలో లక్ష్యమంది మున్నూరుకాపు పటేల్ కుల బంధవ్యాలు ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటు హోక్కును సద్వినియోగం చేసుకొని మున్నూరుకాపు పటేల్ సంఘం కుల బంధవ్యాల భవిష్యత్ నిర్మాణంలో కీలకపాత్ర పోషించాలని ఆయన కోరారు. ఈ ఎన్నికలు ప్రజాస్వామ పద్ధతిలో జరుగుతాయని, ఒక లక్ష్యమంది సభ్యుల ఓట్లతో ఎన్నికైన రాష్ట్ర అధ్యక్షుడు రాష్ట్ర కమిటీకి సామాజిక మద్దతు లభిస్తుందని, దీనితో గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు మున్నూరుకాపు సమాజంలో సమైఖ్యత భావం కలిగి సంఘటిత శక్తిగా బలోపేతం చేంది, నాయకత్వ వికాసం పెంపొందిస్తుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు పటేల్ ఎలాంటి వ్యక్తిగత ద్వేషాలు, స్వర్ధపూరిత దోరణిలను వీడి మరొ సంఘాల పేరణకు తవ్వు ఇవ్వకుండా ఒకే కులం ఒకే సంఘం ఐక్యతే బలం అనే మూడు నినదాలతో మున్నూరుకాపు కుల బంధవ్యాల కోసం మున్నూరుకాపు పటేల్ రాష్ట్ర సంఘం వేసే ప్రతి అడుగు వారి జీవన మనుగడలో ఒక మనిదీపమై వెలుగుతుందని ఆయన సగర్వంగా చేప్పారు. ఈ ఎన్నికల ద్వారా కలిగే నాయకత్వం మున్నూరుకాపుల హక్కులు, సంక్షేమం, విద్య, వైద్యం, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యం వంటి అంశాలపై ప్రభుత్వలతో సమర్ధవంతంగా చర్చించి మున్నూరుకాపు పటేల్ అభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతుందని, పటేల్ గెజిట్, సామాజిక న్యాయం, పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కరం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలపై ఒత్తిడి తీసుకురాడినికి బలమైన వేదికగా మున్నూరుకాపు పటేల్ సంఘం నిలుస్తుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మున్నూరుకాపు పటేల్ సామాజిక వర్గానికి చేందిన జనభా సంఖ్యను ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్కువ చూపడంతో ఇది ఒక రాజకీయ కుట్రలో భాగంగానే జరిగిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపధ్యంతోనే రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా, పట్టణ, గ్రామస్థాయి సంఘాల ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహణ కమిటీలను ఏర్పాటు చేసి సభ్యుల నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని, ప్రతి కుటుంబాన్ని ఎన్నికల్లో భాగస్వామ్యం చేసి మున్నూరుకాపుల సంఖ్య బలాన్ని, ఐక్యతను కుల సామాజిక శక్తిని నిరూపించాలని ఆయన కోరారు.

# రాహుల్ గాంధీని ప్రధాని చేయడంలో బీఎల్ఏలదే కీలక పాత్ర

**- ఓటు తొలగిపోకుండా.. దొంగ ఓటు చేరకుండా అప్రమత్తంగా ఉండాలి: ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**- కాంగ్రెస్ బూత్ లెవల్ ఏజెంట్ల శిక్షణ శిబిరంలో పిలుపు**

ఇల్లందు, జూన్ 14,ప్రభాతవార్త:





రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడాలంటే బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) కీలక బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఆదివారం ఇల్లందు పట్టణంలోని రాజస్థానీ సేవా ట్రస్ట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఇల్లందు నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్ల శిక్షణ శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ప్రతి బీఎల్ఏ చురుకైన పాత్ర పోషించాలని ఆయన సూచించారు. ప్రతి బూత్‌కు అధికారులు వస్తారని, అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోకుండా, అనర్హుల పేర్లు జాబితాలో చేరకుండా పర్యవేక్షి ంచాల్సి న బాధ్యత బీఎల్ఏలదేనని స్పష్టం చేశారు. ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు వేర్వేరు వార్డుల్లో నమోదై ఉంటే, వారిని ఒకే వార్డులో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు."మన ఓటు పోవద్దు... దొంగ ఓటు చేరొద్దు" అనే లక్ష్యంతో ప్రతి బీఎల్ఏ పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఓటరు జాబితాల విషయంలో నిరక్ష్యానికి తావివ్వకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా టీపీసీసీ అసెంబ్లీ కోఆర్డినేటర్ వరప్రసాద్ బూత్ లెవల్ ఏజెంట్లకు ఎస్ఐఆర్ ప్రక్రియపై సమగ్ర అవగాహన కల్పించారు. ఓటరు జాబితా సవరణకు సంబంధించిన నిబంధనలు, విధివిధానాలు, తీసుకోవాల్సి న జాగ్రత్తలను వివరించారు. కేంద్ర ఎన్నికల వ్యవస్థ పనితీరుపై ఎమ్మెల్యే కోరం కనకయ్య విమర్శలు గుప్పించారు. బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ఓటర్ల పేర్లు తొలగించడం ద్వారా బీజేపీ రాజకీయ లబ్ధి పొందిందని ఆరోపించారు. అలాగే రాజ్యసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ అంశాన్ని ప్రస్తావిస్తూ ఎన్నికల సంఘం తీరుపై విమర్శలు చేశారు.

# ఆటో కార్మికులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యేకు వినతి

ఇల్లందు అర్బన్, జూన్ 14, ప్రభాతవార్త: ఇల్లందు కొత్త బస్టాండ్ వద్ద ఉన్న ఆటో స్టాండ్ స్థలంలో అక్రమ కట్టడాలను తొలగించి ఆటో కార్మికులకు న్యాయం చేయాలని తెలంగాణ ప్రగతిశీల ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో ఆదివారం ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్యకు క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తోడేటి నాగేశ్వరరావు, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు కొక్కు సారంగపాణి మాట్లాడుతూ, గత 30 సంవత్సరాలుగా ఇల్లందు బస్టాండ్ వద్ద ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ఆటో స్టాండ్ నిర్వహిస్తూ వివిధ గ్రామాలకు ఆటోలను నడుపుకుంటూ కార్మికులు జీవనం సాగిస్తున్నారని తెలిపారు. అయితే, ఈ స్థలంలో కొక్కు సారయ్య అక్రమంగా షాపు ఏర్పాటు చేసుకోవడంతో ఆటో కార్మికుల జీవనోపాధికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో స్టాండ్ స్థలంలో ఉన్న అక్రమ కట్టడాలను తొలగించి కార్మికులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పందిస్తూ, సమస్యను పరిశీలించి ఆటో కార్మికులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల ఆటో, మోటార్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) జిల్లా ప్రధాన కార్యదర్శి డి. మోహన్‌రావు, నాయకులు



కాంపాటి కిరణ్ కుమార్, అజ్మీర రవికుమార్, గుర్రం రవి, ధరావత్ ఉపేందర్, మూడు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ..కోర్సుల ఎంపికలో నిర్లక్ష్యం చేస్తే జీవితాలు బుగ్గిపాలే

**ఉపాధ్యాయుల బోధన శైలిలో మార్పు రావాలి..**
**బృహత్తర కార్యక్రమానికి ఎంపీడీవో ఇంపాక్ట్ ప్రతినిధులు శ్రీకారం**





**తల్లాడ జూన్ 14 :ప్రభాతవార్త**

కోర్సుల ఎంపిక విషయంలో విద్యార్థులు తల్లిదండ్రులు మిత్రుల సహకారంతో ఎంపిక చేసుకుంటే భవిష్యత్ అద్భుతంగా ఉంటుందని అత్యుత్సాహంతో కోర్సులను ఎంపిక చేసే విషయంలో నిర్లక్ష్యం పాటిస్తే జీవితం అంధకారంలోకి నెట్టబడుతుందని ఎంపీడీవో అంబటి శ్రీధర్ రాజు వెల్లడించారు ఆదివారం స్థానిక రైతు వేదికలు మండలంలో 35 మంది విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదివి 500కు పైగా మార్కులు సాధించడంతో విద్యార్థుల తల్లిదండ్రులను ఆహ్వానించి వారి సమక్షంలోనే అభినందన సభకు లైన్స్ క్లబ్ ఇంపాక్ట్ ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేశారు గతంలో ఎన్నడు జరగని విధంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులని ప్రోత్సహించడం కోసం తొలిసారిగా ఏర్పాటు చేసిన బృహత్తర కార్యక్రమానికి ఎంపీడీవో శ్రీకారం చుట్టగా ఎంఈఓ ఎన్ దామోదర ప్రసాద్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా విజయ నేర్పిన గురువులు తల్లిదండ్రుల ఆశయాలు నెరవేరినట్లు అవుతాయని గుర్తు చేశారు పదో తరగతి విద్యార్థుల భవిష్యత్తుకు గీటురాయని పిల్లల్ని తల్లిదండ్రులు పేదరికంలో ఉన్న ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని విద్యార్థులు కూడా తల్లిదండ్రుల ఆశయాలకు తగ్గట్లు చదువులో రాణించాలన్నారు పిల్లల్లో నిమి డి కృతమైన ప్రతిభాపాటవాలను వెలికి తీయాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ప్రతి ఉపాధ్యాయుడు ప్రభుత్వ పాఠశాల లను బలోపేతం చేయడంలో కీలకంగా మారినప్పుడు పేద విద్యార్థులకు విద్య అందుబాటులోకి వస్తుందని తద్వారా కార్పొరేట్ పాఠశాలకు గిరాకీ తగ్గుతుందని గుర్తు చేశారు ఈ సందర్భంగా విద్యార్థులను ఇంపాక్ట్ లైన్స్ క్లబ్ రూపొందించిన సర్టిఫికెట్లను మల్లవరం మాజీ ఉప సర్పంచ్ ఏరి నరసింహారావు తయారుచేసిన జూట్ బ్యాగులను విద్యార్థులకు అందజేసి సన్మానించారు ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ వారు ఇంపాక్ట్ ప్రతినిధులను ఎంపీడీవో ఎంఈఓ సర్పంచ్లను సన్మానించగా ఇంపాక్ట్ ప్రతినిధులు ప్రజా ప్రతినిధులను సన్మానించి జ్ఞాపక లు అందజేశారు ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ప్రతినిధులు ఎండి నవ పాషా రమేష్ తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు ముద్దునూరు సర్పంచ్ ఎర్రమల రామ్మోహన్ రెడ్డి తల్లాడ ఉప సర్పంచ్ కర్నాట లక్ష్మారెడ్డి కోడూరు నాగేశ్వరావు ఎర్ర నరసింహారావు హెచ్ఎంలు జె ఝాన్సీ రాణి ఏ రమేష్ సిఆర్పి సత్తెనపల్లి శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు




## నేడు మండలంలో ఎమ్మెల్యే జారె పర్యటన పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం

**అశ్వారావుపేట రూరల్, జూన్ 14**

విద్య, వైద్యం, గ్రామాల అభివృద్ధి, ప్రజాసేవే పరమావధిగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ నేడు అనగా సోమవారం మండలంలో పర్యటించనున్నారు. ఈ క్రమంలో పలు గ్రామాల్లో లక్షలాది వ్యయంతో నిర్మించిన పాఠశాలల అభివృద్ధి పనులను ప్రారంభించడంతో పాటు, పార్టీ బలోపేతం, వైద్య సేవలపై కీలక సమీక్షా సమావేశాలు నిర్వహించనున్నారు. రెడ్డిగూడెంలో ప్రభుత్వ పాఠశాల నూతన ప్రారంభ కార్యక్రమంలో పాల్గొని, అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులతో ముఖాముఖి సమావేశం నిర్వహించనున్నారు. తిరుమలకుంట కాలనీ తోగ్గుడెం పాఠశాలల్లో రూ.17.50 లక్షల వ్యయంతో నిర్మించిన కాంపౌండ్ వాల్స్ ను, మద్దులమడలో రూ.4 లక్షల వ్యయంతో పూర్తి చేసిన జీపీఎస్ పాఠశాల మరమ్మతు పనులను ప్రారంభించనున్నారు. దిబ్బగూడెం పాఠశాలలో రూ.4 లక్షలతో నిర్మించిన బాలురు, బాలికల మల్టీ యూనిట్ టాయిలెట్లను, నారాయణపురం: పాఠశాలలో రూ.20 లక్షల భారీ వ్యయంతో నిర్మించిన కాంపౌండ్ వాల్‌ను జారె ప్రారంభిస్తారు. అనంతరం మండల కేంద్రం అశ్వారావుపేట శ్రీ సత్యసాయి ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, బీఎలఏలు, సోషల్ మీడియా ఇంచార్జ్లు, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షులతో ఎమ్మెల్యే అత్యంత కీలకమైన రివ్యూ సమావేశం నిర్వహించనున్నారు. సాయంత్రం 4:00 గంటలకు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వైద్యాధికారులు, సిబ్బందితో ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, రోగుల సౌకర్యాలపై ప్రత్యేకసమీక్షా సమావేశం జరుపుతారు. కావున పార్టీ శ్రేణులు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఇందిరమ్మ ఇంటి బిల్లులు వెంటనే చెల్లించాలి



**దమ్మపేట రూరల్ జూన్ 14 ప్రభాతవార్త**

:పూర్తయిన ఇందిరమ్మ ఇంటి బిల్లులు వెంటనే చెల్లించాలని నియోజకవర్గ బిజెపి నాయకులు తంబళ్ల రవి అన్నారు. ఆదివారం ఇందిరమ్మ ఇళ్ల ను పరిశీలించిన ఆయన అసంపూర్తిగా ఉన్న ఇళ్లను ప్రారంభిస్తున్నారని, నిర్మాణం పూర్తి చేసిన తర్వాత బిల్లులు చెల్లించి ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభించాలన్నారు. గత ప్రభుత్వంలో డబల్ బెడ్ రూమ్ ఇళ్ల అసంపూర్తిగా వదిలేశారని దీనితో లబ్ధిదారులు నష్టపోయారు అన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి అప్పులు చేసి వడ్డీలు పెరిగి లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే లబ్ధిదారులకు బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గూడ ముత్యాలరావు, పూచి ప్రసాదు, కారం రత్నకుమారి, తాళ్ల సుజాత తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలి

**చిలుకూరు, జూన్ 14, ప్రభాతవార్త :**

రాజకీయాల కతీతంగా అర్హులైన ప్రతి ఒక్క పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని మాధవ గూడెం బి. ఆర్. ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుడిగే ఆదినారాయణ కోరారు, ఆదివారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ మాధవ గూడెం గ్రామంలో సెంటు భూమి లేని నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా పార్టీల కతీతంగా సహకరించి, గ్రామ అభివృద్ధికి దోహదపడాలని అన్నారు, ప్రభుత్వం పేదలకు అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎలాంటి అవకతవకలు జరిగిన జిల్లా కలెక్టర్ ఆఫీసుని ముట్టడించడానికి వెనుకాడమని హెచ్చరించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**చిలుకూరు, జూన్ 14, ప్రభాతవార్త :**

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి మండల కేంద్రంలో చోటుచేసుకుంది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మునగాల మండలం గణపవరం గ్రామానికి చెందిన గోపిరెడ్డి కోటిరెడ్డి( 38) సంవత్సరాలు లారీ క్లీనర్ గా పనిచేస్తున్నాడు, హోటల్ వద్ద టిఫిన్ తీసుకుని లారీ వద్దకు రోడ్డు దాటుతుండగా కోదాడ నుండి మిర్యాలగూడ వెళ్తున్న బస్సు వేగంగా ఢీకొట్టడంతో కోటిరెడ్డి కి తీవ్ర గాయాలయ్యాయి,

## నేటి నుండి పాఠశాలల పున ప్రారంభం.

**కోదాడ టౌన్ జూన్ 14 ప్రభాతవార్త**

2025 26 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు నేటి నుండి ప్రారంభం కానున్నాయి. కోదాడ మండలంలో ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత స్థాయి వరకు మండల పరిధిలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలలో 54 యుపిఎస్ 5 ఉన్నత పాఠశాలలు 20 ఉండగా ప్రైవేట్ సంస్థల ఆధ్వర్యంలో 59 పాఠశాలలో నిర్వహించబడుతున్నాయి. వీటిలో గణపవరం, చిమిర్యాల, కాపుగల్లు, తొగర్రాయి గ్రామాలలో ప్రాథమిక స్థాయిలో పాఠశాలలో నిర్వహించబడుతున్నాయి వేసవి సెలవులు అనంతరం నిర్వహించిన బడిబాట కార్యక్రమం లో సుమారు 600 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరేందుకు ఆసక్తి కనపర్చారని మండల విద్యాశాఖ అధికారి సలీం షరీఫ్ తెలిపారు. ఆయా పాఠశాల పరిధిలో ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రభుత్వం ఇస్తున్న సౌకర్యాలను వివరిస్తూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మరోవైపు ప్రైవేటు పాఠశాలలో తమ సిబ్బందికి ఒక్కొక్కరికి 20 మంది విద్యార్థులను కేటాయిస్తూ పాఠశాలల విద్యార్థులు మరో పాఠశాలకు వెళ్లకుండా ప్రయత్నించడంతోపాటు నూతనంగా విద్యార్థులకు ప్రవేశాలు కల్పించేందుకు తీవ్రమైన ప్రయత్నం చేశారు సొసైటీల ద్వారా ఏర్పడ్డ ప్రైవేటు పాఠశాలలో ప్రభుత్వానికి సమర్పించిన సొసైటీ బైలాలో సూచించిన ఫీజు వివరాలకు ప్రస్తుతం వసూలు చేస్తున్న ఫీజులకు భారీ వేత్యాసం ఉండడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోదాడ మండల కేంద్రంలో నిర్వహించబడుతున్న పలు ప్రైవేటు పాఠశాలలో నిబంధన మేరకు వేయి చదరపు మీటర్ల క్రీడా మైదానం ఉండవలసి ఉండగా భౌతికంగా పలు పాఠశాలలో ఎలాంటి క్రీడా సదుపాయాలు లేకపోయినా అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. దీనికి తోడు నిబంధనలకు విరుద్ధంగా కొన్ని పాఠశాలలో పాఠశాలకు అనుబంధంగా విద్యార్థి వసతి గృహాలు ఏర్పాటు చేస్తూ కనీస సౌకర్యాలు కల్పించడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదేవిధంగా కోదాడ పట్టణంలో నిర్వహించే పలు పాఠశాలకు నిబంధన మేరకు అగ్నిమాపక శాఖ అనుమతులు, మున్సిపల్ శాఖ అనుమతులు లేనట్లు విశ్వసనీయ సమాచారం. విద్యాశాఖ అధికారులు స్పందించి ఆయా పాఠశాలకు తరగతుల వారీగా నిర్ణయించిన ఫీజు మొత్తాలను పాఠశాల ప్రాంగణంలో ప్రదర్శించే విధంగా చర్యలు తీసుకున్నట్లయితే కొద్ది మేరకు విద్యార్థులు తల్లిదండ్రులకు ఆర్థిక భారం తప్పే అవకాశం ఉంది.

## భక్తులతో నిండిన యాదగిరి కొండ

**యాదగిరిగుట్ట జూన్ 14, (ప్రభాత వార్త ):**

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మి నారసింహ స్వామి దేవస్థానం లో ఆదివారం వచ్చిన భక్తులతో రద్దీ పెరిగింది. ఆలయ పరిసరాలు గర్భాలయం, క్యూలైన్లు, ప్రత్యేక దర్శనం లైన్లు,ప్రసాద విక్రయశాల క్యూలైన్లు, కొండ కింద గల విష్ణు పుష్కరిణి, సత్యనారా యణ వ్రత మండపం, అన్నదాన సత్రం, తదితర దేవస్థాన ఆలయ పరిసరాలన్నీ భక్తులతో కిటకిట లాడాయి. స్వామివారి పుష్కరి ణిలో భక్తులు పుణ్యస్నా నాలు ఆచరించి స్వామి అమ్మ వార్లను దర్శించుకున్నారు.

## మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా గొడుగునూరి ప్రమాణ స్వీకారం..



**తల్లాడ జూన్ 14 :ప్రభాతవార్త**

తల్లాడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా గొడుగునురి లక్ష్మారెడ్డి శనివారం ఎమ్మెల్యే మట్టా రాగమై దయానంద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు సత్తుపల్లి లో జరిగిన ఐదు మండలాల అధ్యక్షులు ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో భాగంగా తల్లాడ మండలం నుండి కాంగ్రెస్ కార్యకర్తలు తరలివెల్లగా ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షుడు సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు ఎమ్మెల్యే రాఘ మై దయానంద్ అధ్యక్షుడు నూతి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పథకాలను ప్రజలకు తీసుకెళ్లాలని నాయకులు కూడా కలిసికట్టుగా పనిచేసే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఒకరినొకరు సన్మానించుకున్నారు

## ఉద్యోగాల పేరుతో మోసం

**దమ్మపేట రూరల్ జూన్ 14 ప్రభాతవార్త :**

సాఫ్ట్వేర్ ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తిపై దమ్మపేట పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది. ఎస్సై రాజేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాదుకు చెందిన అమర్నాథ్ అనే వ్యక్తి దమ్మపేట మండలం ముష్టిబండ గ్రామానికి చెందిన హర్షవర్ధన్ , మరో ఇద్దరు యువకుల వద్ద నుండి సాఫ్ట్వేర్ ఉద్యోగాలు ఇస్తానని వారి వద్ద నుంచి రూ:5 లక్షల 40 వేల రూపాయలు వసూలు చేశాడు. హైదరాబాదులో మున్నాకు చెందిన కంపెనీలో ఉద్యోగాలు ఇప్పించి ఐదు నెలలు పనిచేసిన తర్వాత జీతాలు కూడా ఇవ్వకుండా మరో కంపెనీలో మంచి వేతనాలతో కూడిన ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికి వారి ఉద్యోగాలకు రిజైన్ చేపించాడు. కానీ నెలలు గడుస్తున్న ఉద్యోగం ఇవ్వకపోవడంతో ఆదివారం ముష్టిబండ యువకులు దమ్మపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా ఉపాధ్యాయులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

**ఎంఈఓ చావ శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు**

వైరా టౌన్ జూన్ 14 (ప్రభాతవార్త)

వైరా మండలంలో పనిచేస్తున్న ప్రభుత్వ, గురుకుల, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు 2026 27 విద్యా సంవత్సరపు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మొదటి రోజున ఉపాధ్యాయులందరూ కూడా కొన్ని జాగ్రత్తలు పాటించవలసినదిగా తెలియజేయడమైనది. మండలంలో మొత్తం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు, జిల్లా పరిషత్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలలు కలిపి 64 ఉన్నాయి. ప్రారంభం రోజు కావున కొంచెం ముందుగానే పాఠశాలకు హాజరు కాగలరు. పాఠశాలకు వెళ్ళగానే డి.ఎస్.సి.ఎఫ్.ఆర్.ఎస్.లో మీ హాజరు నమోదు చేయగలరు .పాఠశాలకు విద్యార్థినీ విద్యార్థులు అందరూ వచ్చే విధంగా చూడగలరు. ఇప్పటికే పాఠశాలలు పంచాయతీ సిబ్బందితో మరియు మనకు అందుబాటులో ఉన్న స్కావెంజర్ తో చాలావరకు శుభ్రం చేయించాము. ఇంకా ఏమైనా మిగిలిపోయినట్లయితేఆ పరిసరాలని, మరుగుదొడ్లని శుభ్రం చేయించగలరు. ఏ.ఏ.పి.సి. ఛైర్మన్, సభ్యులు, గ్రామ సర్పంచ్, వార్డు మెంబర్లు అందుబాటులో ఉన్న వారిని పిలిచి విద్యార్థినీ విద్యార్థులకు వారి చేతుల మీదుగా పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు అందజేయగలరు. వర్షాకాలం వస్తున్నందున ఇప్పటికే రెండు మూడు వర్షాలు పడినందున ఎక్కడైనా సర్వీసు వైర్లు జారి ఉన్నా పాఠశాల గదులకు వెలుపల వైపు వరండాలలో ఉన్నటువంటి కరెంటు బోర్డులు గోడలు తేమతో ఉండి కరెంటు బోర్డులకు షాక్ వచ్చే అవకాశం ఉంటుంది. అలాంటి వాటిని పరిశీలించి తగు జాగ్రత్తలు తీసుకోగలరు. పాఠశాలలో ఉన్నటువంటి టి.వి. ప్రొజెక్టర్ , ట్యాబ్స్, ఐ.ఎఫ్.పి ప్యానల్స్ పనిచేస్తున్నాయో లేదో ఒకసారి చెక్ చేసుకోగలరు. వంటగది చుట్టూ ఉన్న పరిసరాలని ఒకసారి ప్రధానోపాధ్యాయులు పరిశీలించి వంట గదిలో ఎలాంటి బూజు లేకుండా స్కావెంజర్ సహాయంతో వంటవారి సహాయంతో శుభ్రం చేయించగలరు. వంటగది చుట్టుపక్కల పరిసరాలు కూడా శుభ్రంగా ఉండేవిధంగా చూడగలరు. వంట



పాత్రలు అన్నీ కూడా శుభ్రమైనాయో లేదో పరిశీలించి శుభ్రం చేయించగలరు. అవకాశం ఉన్న మేరకు స్కూల్ నేమ్ ప్లేట్స్ , సెక్యూరిటీ బోర్డ్స్ కొత్తవి వ్రాయించి పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేయగలరు. మధ్యాహ్నం భోజనం మెనూ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేయగలరు. షెడ్యూల్ ప్రకారం బడిబాటలో ఉన్న కార్యక్రమాల్ని ప్రతిరోజు నిర్వహించగలరు. మండల విద్యాశాఖ కార్యాలయం నుంచి పెట్టే గూగుల్ షీట్స్ ఆలస్యం చేయకుండా ప్రధానోపాధ్యాయులు ప్రతిరోజు కూడా వాటిని నింపి రిపోర్ట్స్ సకాలంలో పంపండి. నేరుగా సిలబస్ లోకి వెళ్లకుండా అన్ని తరగతుల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, ఫండమెంటల్స్ మీద మొదట ఒక వారం పది రోజులు దృష్టి పెట్టి పిల్లలందరూ కూడా పాఠ్యాంశాల పట్ల ఆకర్షితులయ్యేలాగా తయారు చేయగలరు. వాటర్ ట్యాంకులు శుభ్రం చేయించి పాఠశాల పరిసరాలలో ఎలాంటి మురుగునీరు నిలువ ఉండే గుంటలు లేకుండా చూడగలరు. రూఫ్ లు సరిగా లేని, క్రాకులు ఇచ్చిన గోడలు ఉన్నటువంటి రూముల్లో పిల్లలని కూర్చోబెట్టవద్దు. మైనర్ రిపేర్స్ ఏమైనా ఉంటే మీ పంచాయతీ సర్పంచ్ కి రాతపూర్వకంగా తెలియజేసి దానిని మండల పరిషత్ అధికారి కార్యాలయంలో ఎం.పి.ఈ.ఓ కి అందజేయగలరు. ప్రతి పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు అందరూ కూడా 90!! హాజరు ప్రతిరోజు తగ్గకుండా చూసుకునే విధంగా ప్రయత్నించగలరు. ఎఫ్.ఎల్. ఎన్ .మరియు ఏల్.ఐ.పి. కార్యక్రమాల బేస్ లైన్ టెస్ట్ కు విద్యార్థిని విద్యార్థులను సమయాయత్తం చేయండి. ఎకడమిక్ ఇష్యూస్ లో భాగంగా టీచింగ్ ప్లాన్స్ ,లెసన్ ప్లాన్స్ ,డైరీలు తదితర రికార్డ్స్ ఉ ప ా ధ ్ య ా య ి న ీ ఉపాధ్యాయులు ప్రారంభం రోజు నుంచే వ్రాసుకుంటూ సిద్ధం చేసుకోగలరు. ఈ సంవత్సరం ప్రారంభం నుంచే ఉన్నత పాఠశాలలలో ప్యానల్ ఇన్స్పెక్షన్ ఉంటుందని గౌరవ జిల్లా విద్యాశాఖా ధికారి తెలియజేయడం జరిగింది. సి.ఆర్పీ.లు మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మీ కాంప్లెక్స్ పరిధిలో అన్ని పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు అందింది లేనిది విద్యార్థినీ విద్యార్థులకు ఇచ్చింది లేనిది రిపోర్ట్ సబ్మిట్ చేయగలరు. పాఠ్యపుస్తకాలు తక్కువ వచ్చిన వారు ఇండెంట్ రాతపూర్వకంగా మండల విద్యాశాఖ కార్యాలయం నందు ఎం.ఐ.ఎస్ కోఆర్డినేటర్ రాంబాబుకు అందజేయగలరు. ఇటీవల మండల స్థాయి అధికారులు మీ పాఠశాలకు భౌతిక సౌకర్యాలు పరిశీలించడానికి వచ్చి అక్కడ లేని సౌకర్యాలు కూడా మోదు చేయడం జరిగింది. లేని వాటిలో మీ పరిధిలో ఉన్న వాటిని మీరు వెంటనే మైనర్ రిపేర్స్ (ఎలక్ట్రిక్ స్విచ్చెస్, రన్నింగ్ వాటర్ ఎలక్ట్రిక్ బోర్డ్స్, ఫ్యాన్స్ ,లైట్స్, ట్యాప్స్ , టాయ్ లెట్ డోర్స్, )ప్రధానోపాధ్యాయులు చేయించగలరు. అందరూ కూడా అంకితభావంతో మీ మీ విధులకు న్యాయం చేస్తారని మరొకసారి నూతన విద్యా సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ మండల విద్యాశాఖ యొక్క ప్రతిష్టను మరింత ఇనుడిప చేయాలని కోరుచున్నాను.

# మండల టాపర్స్ కు ఇంపాక్ట్ ఫౌండేషన్ చే సన్మానం

**నిరుపేద విద్యార్థిని పట్ల సర్పంచ్ ఔదార్యం**

**పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేత**

**ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించండి**

**నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం**

**సింగరేణి గ్రామ సర్పంచ్ వీర ప్రతాప్ టోనీ**




కారేపల్లి జూన్ 14 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడమే లక్ష ్యంగా నేడు కార్పొరేట్ స్థాయిలో పాఠశాలల రూపురేఖలే ప్రభుత్వం మారుస్తుందని దానికనుగుణంగా మౌలిక వసతులు కల్పిస్తున్న క్రమంలో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోని చేర్పించాలని సింగరేణి గ్రామ సర్పంచ్ వీర ప్రతాప్ టోనీ అన్నారు. మండలకేంద్రమైన ఆదర్శ పాఠశాలలో ఇన్ఫాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని వివిధ పాఠశాలల్లో అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థులతో పాటు మండల స్థాయి ర్యాంకులు సాధించిన వారిని ఫౌండేషన్ ఘనంగా సన్మానించారు . అయితే గాదెపాడు గ్రామానికి చెందిన విద్యార్థిని మమత చదువుకోవాలని తపన ఉన్న ఆర్థికంగా ఇబ్బందుల అవుతున్నాయని తండ్రి శ్రీనివాస్ మనోవేదనను గ్రహించిన సర్పంచ్ వీర ప్రతాప్ పోనీ స్పందించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖను స్థాయిలో ప్రక్షాళన చేసే క్రమంలో తీసుకుంటున్న నిర్ణయాలు నేడు ప్రభుత్వ పాఠశాలల్లో పెను మార్పులు వస్తున్నాయన్నారు . విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అంతేగా అందించడంతోపాటు ఈ విద్యా సంవత్సరంలో అల్పాహారం 21 రకాల వస్తువుల కిట్లు ఉచిత పుస్తకాలు దుస్తులతోపాటు ఎన్నో రకాల సదుపాయాలు కల్పిస్తుంది అన్నారు. తల్లిదండ్రుల ఆశయాల కనుగుణంగా నడుచుకుంటూ తాము ఎంచుకున్న లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షి ంచారు. తమ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పిల్లల చదువులపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాగ్యలక్ష్మి ్మ, భూక్యాకర్ణ రీజనల్ కార్యదర్శి మూత్త బోయిన శ్రీనివాస్, దస్తగిరి, శ్రీనివాస్, డివిజన్ క్లబ్ సభ్యులు, వీరస్వామి భాస్కర్, ఉపాధ్యాయులు, మండలంలోని ప్రతిభ కనబరిచిన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# బాధిత కుటుంబానికి అండగా కాంగ్రెస్

**నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు**

కారేపల్లి జూన్ 14 ప్రభాతవార్త



బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని నేతలు భరోసా కల్పించారు. సింగరేణి మండలం రేగులగూడెం గ్రామపంచాయతీలోనే అనంతరం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఈసం లక్ష్మీ ్మ నర్సు దశదిన కార్యక్రమాని ఆదివారం కాంగ్రెస్ నేతలు హాజరై నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ దేవస్థానం చైర్మన్ అడ్డగోడ ఐలయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు గుడిపూడి తిరుమలరావు సర్పంచ్ మూతి వీరస్వామి గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు ఉపసర్పం లు ఆవుల సత్యనారాయణ కందుల శ్రీనివాసరావు నాయకులు జక్కుల కుమార్ కృష్ణ మధ్యబోయిన వెంకట నరసయ్య చెవుల భద్రయ్య ఈసం ఐలయ్య సాంబ మధ్యపోయిన కోటయ్య రామకోటి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం

**నిరాశకు గురైన నిరుద్యోగులు**

కారేపల్లి జూన్ 14 ప్రభాతవార్త

విద్యా, ఉపాధి, అవకాశాలు కల్పించకుండా ప్రభుత్వాలు నిరక్ష ్యం వహిస్తూ యువత భవిష్యత్తు ను అంధకారంలోకి నేడుతున్నారని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఆదేర్ల వినయ్ కుమార్ అన్నారు. ప్రపంచ యూత్ ఐకాన్, విప్లవకారుడు, మార్క్సిస్టు మహోపాధ్యాయుడు చేగువేరా 98వ జయంతిని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం కారేపల్లి లోని భాగం రామ నరసయ్య భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదెర్ల వినయ్ కుమార్ మాట్లాడుతూ కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం పేపర్ లీకేజీల పేరుతో నిరుద్యోగాన్ని పెంచుతూ ఉద్యోగ కల్పన ను ఎప్పటికప్పుడు వాయిదా వేస్తూ దేశ భవిష్యత్తును అంధకారంలోకి నెడుతుందన్నారు. దేశంలో యువత చేగువేరా స్ఫూర్తితో కుల మత ప్రాంత విభేదం మరిచి సమస్యల పరిష్కారం ఐక్యతతో పోరాడాలని పిలుపునిచ్చారు. ఎన్నికలు ఉన్నప్పుడు పెరగని అయిల్ ధరలు ఎన్నికలు అయిపోగానే ఎందుకు పెరుగుతున్నాయని ప్రశ్నించారు. పాలకులు చెబుతున్న సాకులు ప్రజలను మోసం చేయడమేనన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ బాటలోనే సీఎం రేవంత్ రెడ్డి నడుస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కేవలం ప్రకటనలకే పరిమితం అవుతున్నారన్నారు. ఆరు గ్యారంటీలు, రెండు లక్షల ఉద్యోగాలులు హామీలుగానే మిగిలాయని తెలిపారు. సమస్యలపై నిరంతరం పోరాడటమే చేగువేరాకు ఇచ్చే నిజమైన నివాళి అని వినయ్ అన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు గాదె నరేష్, తాళ్లూరిరాజా, కాకాటి పృధ్వి, తులసిమొగ్గ జీవన్, యర్నాగి సంపత్, ఉపెల్లి అఖిల్, మూడు వంశీ తదితరులు పాల్గొన్నారు.



# దాహార్తి తీర్చిన సేవా హస్తం

**- రూ.2.40 లక్షలతో మూడు ఉచిత చేతి పంపుల ఏర్పాటు**

**- సిడిఎ కార్యదర్శి, ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు రెవ ఎనోష్ కుమార్**

**కల్లూరు, జూన్ 14, ప్రభాతవార్త:**



ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ సంస్థ మరో సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మండలంలోని లింగాల, పోచారం గ్రామాలతో పాటు మున్సిపాలిటీ పరిధిలోని కప్పలబంధం గ్రామంలో మొత్తం రూ.2.40 లక్షల వ్యయంతో మూడు ఉచిత మంచినీటి చేతి పంపులను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ చేతి పంపులను సీడీఏ కార్యదర్శి, అసోసియేషన్ ఆఫ్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రెవ. ఎనోష్ కుమార్ ఏర్పాటు చేయగా కప్పలబంధం గ్రామంలో, పోచారం ఎస్సీ కాలనీలో గ్రామ సర్పంచ్ కట్టా ధనమ్మ, మాజీ జెడ్పీటీసీ కట్టా అజయ్ కుమార్, లింగాల గ్రామ సర్పంచ్ వేము కృష్ణతో కలిసి సిడిఏ కార్యదర్శి



ఏనోష్ కుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రెవ ఎనోష్ కుమార్ మాట్లాడుతూ ఆయా గ్రామాల ప్రజలు తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ప్రజల కష్టాలను తెలుసుకున్న వెంటనే స్పందించి సీడీఏ సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా చేతి పంపులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి కొరత ఉన్న ప్రాంతాలను గుర్తించి, ప్రజల అవసరాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని వెల్లడించారు. ప్రజల దాహార్తిని తీర్చడమే కాకుండా ఆరోగ్యకరమైన జీవనానికి స్వచ్ఛమైన నీరు ఎంతో అవసరమని పేర్కొన్నారు. సమాజ సేవే పరమావధిగా సీడీఏ సంస్థ నిరంతరం పేదలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, విద్య, తాగునీటి రంగాల్లో సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలు ప్రజల ప్రశంసలు అందుకుంటున్నాయని చెప్పారు. గ్రామాల్లో ఉచిత మంచినీటి పంపులు ఏర్పాటు చేయడంతో స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. తమ సమస్యను గుర్తించి వెంటనే పరిష్కరించిన సీడీఏ సంస్థకు, రెవ ఎనోష్ కుమార్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు, మహిళలు, గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




# శీలం బ్రహ్మారెడ్డిని పరామర్శించిన జిల్లా నాయకులు

**కల్లూరు, జూన్ 14, ప్రభాతవార్త:**



కల్లూరు మండలంలోని బత్తులపల్లి గ్రామంలో నివాసముంటున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి శీలం బ్రహ్మారెడ్డికి కొన్ని రోజుల క్రితం బైక్ ప్రమాదం జరగగా, ఆయన స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దెబ్బల సౌజన్య, ప్రధాన కార్యదర్శి షేక్ షేరా ఉద్దీన్ ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా శీలం బ్రహ్మారెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులను ధైర్యపరిచారు. త్వరగా కోలుకుని ప్రజా సేవలో మళ్లీ చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షి ంచారు. ప్రమాదం నుంచి స్వల్ప గాయాలతో బయటపడడం సంతోషకరమని పేర్కొన్న నాయకులు, ఆయనకు అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి భరోసా కల్పించారు.

# గోదావరిలో బోటు బ్రేక్..

**- పాపికొండల యాత్రకు తాత్కాలిక బ్రేక్**

**- దేవీపట్నం వద్ద నిలిచిపోయిన విహార నౌక..**

**- 89 మంది పర్యాటకులు సురక్షితం**

**- అప్రమత్తమైన అధికార యంత్రాంగం**

**- మరో బోటులో తరలింపు**

**- ఫిట్‌నెస్ పరీక్షల తర్వాతే అనుమతులంటూ ఆదేశాలు**

**భద్రాచలం, ప్రభాతవార్త:**

ప్రముఖ పర్యాటక కేంద్రమైన పాపికొండల విహారయాత్రలో ఆదివారం ఉద్రిక్తత చోటుచేసుకుంది. 89 మంది పర్యాటకులతో ప్రయాణిస్తున్న ఒక టూరిస్ట్ బోటు గోదావరి నది మధ్యలో దేవీపట్నం సమీపంలో సాంకేతిక లోపంతో ఒక్కసారిగా నిలిచిపోయింది. నడి నదిలో ఇంజిన్ మొరాయించడంతో బోటులో ఉన్న పర్యాటకులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.

**- తృటిలో తప్పిన ప్రమాదం**

**- సురక్షితంగా ప్రయాణికులు**

బోటు నిలిచిపోయిన సమాచారం అందుకున్న వెంటనే జలవనరుల శాఖ, పర్యాటక శాఖ అధికారులు, బోటు నిర్వాహకులు అప్రమత్తమయ్యారు. యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టారు. తక్షణమే ప్రత్యామ్నాయంగా మరో బోటును ఘటనాస్థలానికి పంపించి.. అందులోని



89 మంది పర్యాటకులను సురక్షి తంగా ఒడ్డుకు చేర్చారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అటు ప్రయాణికులు, ఇటు అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

**- పర్యాటక యాత్రలపై తాత్కాలిక నిషేధం**

ఈ ఉదంతాన్ని తీవ్రంగా పరిగణించిన అధికారులు పాపికొండల పర్యాటక బోట్ల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇటీవల కాలంలో పర్యాటక బోట్ల నిర్వహణ, భద్రతా ప్రమాణాల లోపాలపై వరుసగా ఫిర్యాదులు వస్తుండటంతో అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా పాపికొండల విహారయాత్రలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు.

**- అధికారుల స్పష్టీకరణ**

"గోదావరి నదిలో నడిచే అన్ని పర్యాటక బోట్లకు సమగ్ర ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించామని, భద్రతా ప్రమాణాలు పూర్తిగా పాటిస్తున్నట్లు నిర్ధారణ అయిన బోట్లకే తిరిగి అనుమతులు జారీ చేస్తామని సంబంధిత అధికారులు తెలియజేశారు. ఫిట్‌నెస్ ధ్రువీకరణ ప్రక్రియ పూర్తయ్యే వరకు పాపికొండల యాత్రలు నిలిచివుంటాయని వెల్లడించారు.



అదేవిధంగా దేవీపట్నం సమీపంలో బోటు నిలిచిపోవడానికి గల అసలు సాంకేతిక కారణాలపై అధికారులు ఆరా తీస్తున్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. పర్యాటకుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని, నిబంధనలు ఉల్లంఘిస్తే మరిన్ని కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

# బాలికల తాత్కాలిక వసతి గృహం రెడీ...!

**- పరిశీలించిన మున్సిపల్ చైర్మన్**

**కల్లూరు, జూన్ 14, ప్రభాతవార్త:** కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల




గతం ఎంతో ఘనం. తరువాత మూసివేత దిశలో వెళ్తున్న కళాశాలను పూర్వ విద్యార్థి, గత ప్రిన్సిపాల్ కుత్నుబాక, అధ్యాపకులు , పూర్వ విద్యార్థులు కలిసి కళాశాలకు జీవం పోసి పునర్ వైభవ దిశ గా అడుగులు వేస్తూ గత సంవత్సరం బాలికలకు వసతి గృహం కావాలని విన్నవించడం ఎమ్మెల్యే, మంత్రి తప్పకుండా చేద్దాం అని చెప్పడం...గత సంవత్సరం ఎమ్మెల్యే చొరవ తో పాత బిల్డింగ్ ప్రస్తుతం బాలికల వసతి కి ఉపయిగించుకోవడం చాలా మంచి విషయం. ఈ సందర్బంగా ఆదివారం కల్లూరు మున్సిపల్ ఛైర్మెన్ దారావత్ మోహన్ నాయక్ వసతి పరిసరాలు, వసతి గృహంకి రక్షణ గోడ తదితరాలు పరిశీలించారు.

# శ్రీక్రిష్ణ పరమాత్మకు వైభవంగా అభిషేకములు, అర్చనలు

**మేళ్ళచెరువు జూన్ 14 ప్రభాతవార్త:**

మండలములోని రెయిన్ ఇండస్ట్రీయస్, ప్రియాసిమెంట్ పరిశ్రమ, ప్రియానగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీకృష్ణపరమాత్మ ఆలయములో ఆదివారం శ్రీకృష్ణుని జన్మనక్షత్రమైన రోహిణి నక్షత్రం సంధర్భముగా పంచామృత అభిషేకములు మల్లెపూలతో అర్చనలు, మంగళహారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, విశేషపూజలు, శాస్త్రోక్తంగా వైభవంగా జరిగాయి. ఆలయం ప్రక్కనే గల శ్రీకృష్ణ గోశాలలో ఉన్న 230 గోమాతలకు ప్రత్యేక పూజలను శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా లలో ఆలయ అర్చకులు, పరిశ్రమ అధికారులు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అధునాతన వైద్య సేవలందిస్తున్న ఎన్టీఆర్ ఫౌండేషన్

## ఉచిత వైద్య శిభిరం విజయవంతం

**నేలకొండపల్లి జూన్ 14 ప్రభాతవార్త:**

పేద ప్రజలకు ఎన్టీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అధునాతన వైద్య సేవలను అందిస్తున్నట్లు ఎన్టీఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ ఏటుకూరి రామారావు వెల్లడించారు. సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు, అమరజీవి నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నేలకొండపల్లి లోని సిపిఎం పార్టీ కార్యాలయం (రావెళ్ల సత్యనారాయణ భవన్) నందు నిర్వహించి న42వ నెల నెలా ఉచిత వైద్య శిభిరం సంపూర్ణంగా విజయవంతమైంది. ఈ వైద్య శిభిరంలో 142 మంది రోగులకు డాక్టర్లు వైద్య సేవలు అందించారు. వైద్య శిభిరంలో షుగర్, బీపీ జీర్ణకోశ సమస్యలకు, దంత వైద్య చికిత్సలతో పాటు ఇతర సాధారణ జబ్బులకు డాక్టర్లు పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. బీపీ, షుగర్, గ్యాస్ట్రిక్ వ్యాధులకు నెలకు సరిపడా మందులను కేవలం రూ.100 లకే అందించారు. ఈ వైద్య శిభిరంలో గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ భారవి చీకటి, ప్రముఖ



వైద్యులు డాక్టర్ పి.సుబ్బారావు, వైద్య నిపుణులు డాక్టర్ వెచ్చా సంపత్ రోగులకు వైద్య సేవలు అందించారు. రోగులకు బీపీ చెక్ చేసి, మాత్రలు వేసుకునే విధానంలో ల్యాబ్ టెక్నీషియన్ ఈగ అనిల్ కుమార్, గ్రామీణ వైద్యులు బండారుపల్లి నాగేశ్వరరావు, బండి పుష్పలత, షేక్. తానీషా సేవలు అందించారు. వైద్య శిభిరానికి వచ్చిన రోగులకు మాటూరి శేషగిరిరావు, స్వర్గీయ సుగుణ దంపతుల కుమారుడు ప్రముఖ వ్యాపారవేత్త మాటూరి సుబ్రహ్మణ్యం అల్పాహార వితరణ చేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ ఏటుకూరి రామారావు మాట్లాడుతూ వైద్య శిభిరంలో అందిస్తున్న వైద్య సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారని చెప్పారు. ప్రజలకు అందుబాటులో మరిన్ని మెరుగైన వైద్య సేవలు అందించేందుకు గాను



ఎన్టీఆర్ ఫౌండేషన్ నిరంతరం కృషి చేస్తుందని చెప్పారు. ఉచిత వైద్య శిభిరాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ఫౌండేషన్ కార్యదర్శి కే.వి.రామిరెడ్డి, సహాయ కార్యదర్శి చెరువు నరసింహారావు, కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు, ట్రస్ట్ సభ్యులు, కొంగర నారాయణ రావు, షేక్.జమాల్ పాషా, గుత్తా లక్ష్మీనరసయ్య, వాలంటీర్ లు వల్లంచెట్ల భాస్కరరావు, చిట్లా భాస్కరరెడ్డి, షేక్. అబ్దుల్ నబీ, దండా సైదారావు, మంకెనపల్లి నరసింహారావు, కొత్తా సోమశేఖర్, షేక్ అబ్దుల్ రహీం, సిరికొండ నాగేశ్వరరావు, సిరికొండ ఉమామహేశ్వరీ, సామాల మల్లికార్జునరావు, బొడ్డు మహేష్ రోగులకు సేవలు అందించారు.




## పాడి దుక్కులలో విత్తనం పెట్టి రైతులు నష్టపోవద్దు

### కామేపల్లి ఏవో తారా దేవి

**కామేపల్లి, జూన్ 14 ప్రభాతవార్త:**



పొడి దుక్కులలో రైతులు విత్తనం పెట్టి నష్టపోవద్దని కామేపల్లి మండల వ్యవసా య అధికారి బి.తారా దేవి ఆదివారం కోరారు.సరైన సమయంలో విత్తనం పెట్టడం వలన అధిక దిగుబడితోపాటు ఆదాయం పొందవచ్చు అన్నారు.కనీసం 70 మీ.మీ.వర్షపాతం నమోదైన తరువాతేనే పత్తి విత్తుకోవాలని కోరారు.విత్తనాలు వేయడంలో తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు.చాలీచాలని వర్షం పడినప్పుడు ఎట్టి పరిస్థితుల్లో విత్తనాలు వేయవద్దని కోరారు.తగిన వర్షపాతం లేకుండా వేస్తే విత్తనాలు మొలకెత్తి పాడవుతాయని తె లిపారు.ఎరువుల యాజమాన్య పద్ధతులను పాటించాలని,అంతర పంటలు సాగు చేసి ప్రయోజనాలు పొందాలని ఆమె సూచించారు.

# ముచ్చర్ల పంచాయతీలో సమస్యల పరిష్కారానికి చర్యలు

## ఒక్కరోజులో నాలుగు సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

**కామేపల్లి, జూన్ 14 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం ముచ్చర్ల పంచాయతీలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ ఆదివారం సత్వర చర్యలు



చేపట్టారు.పెద్దమ్మ తల్లి దేవాలయం నుంచి



జగన్నాథ తండా రహదారి మరమ్మతు పనుల్లో భాగంగా రహదారిలో కల్వర్టు నిర్మాణం కొరకు పైపులు ఏర్పాటు చేయించారు.బీసీ కాలనీ మూల మలుపు వద్ద పూడుకుపోయిన మురుగు కాలవను శుభ్రం చేయించారు. పాఠశాల ఆవరణలో ఈదురు గాలులకు నేలకొరిగిన చెట్లను తొలగించి ఆవరణను శుభ్రం చేయించారు.తాగునీటి కోసం మరమ్మతుకు గురైన విద్యుత్ మోటర్‌ను బోరు నుండి బయటకు తీయించారు.వెంటనే మరమ్మతులు పూర్తి చేసి తాగునీటి సరఫరాను పునరుద్ధరిస్తామని సర్పంచ్ తెలిపారు.ఒకే రోజు



గ్రామంలోని ప్రధాన సమ స్యలపై దృష్టి సారించి పరిష్కరించడంతో సర్పంచ్ చొరవపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా.

## కాంగ్రెస్ మండల అధ్యక్షరాలుగా శిరీష

**ఏన్కూరు, జూన్ 14, ప్రభాతవార్త**



:కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షరాలు స్వర్ణ శిరీష అన్నారు.ఏన్కూరు మం డల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షరాలుగా మండల పరిధిలోని జన్నారం గ్రామానికి చెందిన స్వర్ణ నరేందర్ సతీమ ణి స్వర్ణ శిరీష నియమితులయ్యారు.కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం తీసుకున్న ఈ నిర్ణయంపై కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్య క్తం చేశాయి.గత కొన్నేళ్లగా ఏన్కూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా సేవలందించిన స్వర్ణ నరేందర్ స్థానంలో ఆ యన సతీమణి స్వర్ణ శిరీషకు బాధ్యతలు అప్పగించడం విశేషంగా నిలిచింది.ఈ సందర్భంగా స్వర్ణ శిరీష మాట్లాడు తూ..మహిళలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పెద్దపీట వేస్తోందని..తన నియామకం అందుకు నిదర్శనమని ఆమె పే ర్కొన్నారు.తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాం దాస్ నాయక్.. డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్‌లకు స్వర్ణ శిరీష ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతం..ప్రజా సమస్యల పరిష్కారం..కార్యకర్తల సమన్వయానికి అంకితభావంతో పని చేస్తానని ఆమె స్ప ష్టం చేశారు.ఈ నియామకాన్ని మండల కాంగ్రెస్ నాయకులు..కార్యకర్తలు స్వాగతిస్తూ శుభా కాంక్షలు తెలిపారు.

# ఉపాధి కూలీల మధ్య వృద్ధ దంపతుల వివాహ వేడుక.

## ...కాల్వపల్లిలో సందడి......

**రాజాపేట జూన్ 14 ప్రభాతవార్త**

రాజాపేట మండలం కాల్వపల్లి ఉపాధి హామీ పనులకు వెళ్లిన కూలీలు పనులతో పాటు వినూత్నంగా వివాహ వేడుక నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. మండలంలోని కాల్వపల్లి గ్రామ శివారులో ఉపాధి హామీ పనులు జరుగుతున్న సమయంలో గ్రామానికి చెందిన వృద్ధ దంపతులు 70 సంవత్సరాలు ఉన్న కళ్లెం నరసయ్య - 65 సంవత్సరాలు గల బాలమణిల



వివాహాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించి ఆనందోత్సవాలు జరుపుకున్నారు. ఉదయం నుంచే పనుల ప్రదేశాన్ని పండుగ వాతావరణంగా తీర్చిదిద్దిన కూలీలు మామిడి తోరణాలు కట్టి, రంగురంగుల అలంకరణలు చేశారు. డోలు వాయిద్యాల నడుమ వేదమంత్రోచ్చారణలతో వృద్ధ దంపతులను నవదంపతుల్లా అలంకరించి పూలమాలలు మార్చుకున్నారు. అనంతరం సంప్రదాయ పద్ధతిలో తాళిబొట్టు కట్టించి, తలంబ్రాలు పోయించి, ఏడడుగులు నడిపించారు. అప్పగింతలు, వడి బియ్యం పోయడం, లాంటి సాంప్రదాయ వివాహ తంతు వేడుకలను ఉపాధి కూలీలు రెండు గ్రూపులుగా విడిపోయి చేపట్టారు. పెళ్లి తంతులో భాగంగా అరుంధతి నక్షత్రాన్ని చూపించి ఆశీర్వాదాలు అందించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధి కూలీలు వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. వృద్ధ దంపతులు కూడా ఈ వేడుకతో ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ కూలీలకు కృతజ్ఞతలు తెలిపారు. సాధారణంగా ఉపాధి పనుల ప్రదేశంగా ఉండే ప్రాంతం ఆ రోజు పెళ్లి వేడుకలతో కళకళలాడింది. పాటలు, నృత్యాలు, హాస్య వినోదాలతో కూలీలు రోజంతా ఉత్సాహంగా గడిపారు. గ్రామంలో ఐక్యత, ఆప్యాయతలకు ప్రతీకగా నిలిచిన ఈ కార్యక్రమం స్థానికులను ఆకట్టుకోగా, ఉపాధి కూలీల సామాజిక చైతన్యానికి నిదర్శనంగా నిలిచింది. గ్రామస్తులు ఈ వినూత్న వివాహ వేడుకను అభినందిస్తూ, వృద్ధ దంపతులు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. వివాహ తంతు వేడుకలను చేర్యాల సుగుణమ్మ పురోహితురాలుగా వ్యవహరించి మంత్రాలు చదివి కళ్యాణ తంతును



నిర్వహించారు. ఉపాధి కూలీ పరిసర ప్రాంతాల్లో లభించిన వస్తువులతోనే కల్యాణ తంతును చక్కగా నిర్వహించడం ప్రత్యేక త.

## శ్రమదానంతో రహదారి మరమ్మతులు

**నడిగూడెం, జూన్ 14, ప్రభాతవార్త:**

ఎవరో వచ్చి ఏదో చేస్తారని ఎదురు చూడకుండా రాకపోకలకు ఇబ్బందిగా మారిన రహదారిని శ్రమదానంతో మరమ్మతులు చేపట్టారు మండలంలోని ఈకే పేట తండా గ్రామపంచాయతీ యువకులు. తండా నుండి ఈకే పేట కు వెళ్లే మార్గమధ్యంలో రహదారి పై గుంతలు పడి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. కొద్దిరోజులుగా ప్రజలు నాన అవస్థలు పడుతున్నారు. రాత్రి వేళల్లో ప్రమాదాలు సైతం చోటు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో తండా యువకులు శ్రమదానం చేసి కంకరతో గుంతలను పూడ్చారు. దీంతో రాకపోకలకు సౌకర్యంగా ఉందని సేవాలాల్ యూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు గోపి రాథోడ్ అన్నారు. పాఠశాలలు నేటి నుంచి పున ప్రారంభం అవుతున్నాయని విద్యార్థుల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా ప్రజాప్రతినిధులు, అధికారులు కూడా స్పందించి రహదారి మరమ్మతులు పూర్తిస్థాయిలో చేపట్టాలని కోరారు. విద్యార్థుల రాకపోకలకు సౌకర్యంగా ఉండేలా చూడాలన్నారు. రోడ్డు మరమ్మతుతో తాత్కాలికంగా ప్రజల ఇబ్బందులు తొలిగాయి. రాకపోకలకు సౌకర్యంగా ఉంది.

# కార్మికులకు మెరుగైన వైద్యసేవలు...

- మెయిన్ హాస్పిటల్‌లో సూపర్ స్పెషాలిటీ హెల్త్ క్యాంప్

- 145 మంది రోగులకు పరీక్షలు చేసిన హైదరాబాద్ వైద్యులు...

- కార్డియాలజీ, న్యూరో, గ్యాస్ట్రో, యురాలాజీ, నెప్రో తదితర విభాగాల్లో సేవలు



**కొత్తగూడెం, జూన్ 14 ప్రభాతవార్త:**
సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి, డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు ఆదేశాల మేరకు, సిఎంఓ ఆర్.కిరణ్ రాజ్ కుమార్ సూచనల మేరకు సింగరేణి సంస్థలో పనిచేసే ఉద్యోగులు, రిటైర్డ్ కార్మికులు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమంలో భాగముగా ఆదివారం మెడికోవర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, హైద్రాబాద్ వారిచే కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ లో సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంప్ నందు కార్డియాలజీ, న్యూరాలజీ, యురాలజి/ నేఫ్రోలజీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్య నిపుణులు సేవలు అందించారు. ఈ సందర్భంగా సిఎంఓ మాట్లాడుతూ... సింగరేణి సంస్థ కార్మికుల, ఉద్యోగుల సంక్షేమం విషయములో ముందు వరుసలో ఉంటుంది అని సింగరేణి లో పనిచేసే ఉద్యోగులు, రిటైర్డ్ కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించాలనే ఉద్దేశం తో ఉద్యోగులు హైద్రాబాద్ కు వెళ్ళే అవసరం లేకుండా వారి సౌలభ్యం కొరకు హైద్రాబాద్ లో గల అన్నీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల వారిచే మన సింగరేణి ఆసుపత్రులలోనే వైద్యం అందిస్తున్నామని, ప్రతీ రెండవ ఆదివారం నాడు సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంపులను నిర్వహించుకుంటున్నామని, ఉద్యోగులు, రిటైర్డ్ కార్మికులు, వారి కుటుంబ సభ్యులు ఈ సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంపులను కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో ఈ క్యాంప్‌లో పాల్గొన్నారు. మొత్తం 145 మంది రోగులు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. కార్డియాలజీ : 48 మంది, న్యూరాలజీ:44 మంది, యూరాలజీ: 12 మంది, నెఫ్రాలజీ: 22 మంది, గ్యాస్ట్రో ఎంట్రాలజీ :19 మంది కలిపి మొత్తం 145 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అడిషనల్ సీఎంవో ఉష పర్యవేక్షణలో నిర్వహించిన ఈ సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంపులో డివై సిఎంఓ కే.నాగరాజు, హెల్త్ ఆఫీసర్ డి లలిత, మెయిన్ హాస్పిటల్ వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

- జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం, జూన్ 14 ప్రభాతవార్త:**
సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.




# పెద్దమ్మతల్లిని దర్శించుకున్న భక్తులు

**పాల్వంచ టౌన్, జూన్ 14 ప్రభాతవార్త:**
మండలంలో కేశవాపురం జగన్నాథపురం గ్రామంలో వెలిసిన శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండేకాక ఇతర జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసినారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించినారు. సందర్భంగా దేవాలయ ఆవరణలోని శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారికి అభిషేకములు నిర్వహించారు. అన్నప్రాశనలు, వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని, స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదములను స్వీకరించారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశముల మేరకు భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను సిబ్బంది పర్యవేక్షించినారు.







# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సాయం

**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :**



భద్రాచలం పట్టణానికి చెందిన కార్ డ్రైవర్ మల్లెల సత్యసాయి (సన్నీ) రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు మృతి చెందారు. విషయం తెలుసుకున్న మీ సేవ నిర్వాహకులు భూక్యా రంజిత్ నాయక్ తనవంతుగా రూ.2,000 ఆర్థిక సాయాన్ని కార్ అండ్ టాక్సీ డ్రైవర్స్ అసోసియేషన్ ప్రతినిధులకు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్త టౌన్ రిపోర్టర్ శ్రీశ్రీ, కార్ అండ్ టాక్సీడ్రైవర్స్ అసోసియేషన్ బాధ్యులు, సభ్యులు పాల్గొన్నారు.

# వికాసం పాఠశాలలో దివ్యాంగులకు సైతం ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

- ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్

**భద్రాచలం,ప్రభాతవార్త:**



భద్రాచలం ఐటిడిఏ ఆధ్వర్యంలో నడపబడుతున్న వికాసం పాఠశాలల్లో గిరిజన విద్యార్థులే కాకుండా ఎవరైనా చెవిటి మూగ దృష్టిలోపం మరియు దివ్యాంగులైన బాలికలకు ఒకటవ తరగతి నుండి 9వ తరగతి వరకు ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వికాసం పాఠశాలలో చేరే బాల బాలికలకు గ్రూప్ హియరింగ్ ఎయిడ్, ఆడియో మెట్రి, స్పీచ్ థెరపీ, కంప్యూటర్ ల్యాబ్ మరియు టైలరింగ్ శిక్షణ నేర్పించడంతోపాటు సాంస్కృతిక, నృత్య శిక్షణ నిపుణులైన ఉపాధ్యాయులచే అందించడం జరుగుతుందని, దానితోపాటు స్కూలు యూనిఫార్ము, రెండు జతలు ట్రాక్ షూస్, స్లిప్పర్స్, షూస్ సాక్స్, నోట్ బుక్స్, టెస్ట్ బుక్స్, బెడ్ షీట్స్, కార్పెట్స్, మంచాలు, పరుపులు, దిండ్లు, ప్లేట్, గ్లాస్, కాస్మోటిక్ అందించడం జరుగుతుందని అలాగే ప్రభుత్వము నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం ఆహారం అందించడం జరుగుతుందని అన్నారు. కావున ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని చెవిటి, మూగ, దృష్టిలోపం వికలాంగులైన బాల బాలికలు ఏడు సంవత్సరముల నుండి 16 సంవత్సరముల వయసు గల పిల్లలను వికాసం పాఠశాలలో చేర్పించి పిల్లల యొక్క బంగారు భవిష్యత్తు బాగుపడేలా పిల్లల తల్లిదండ్రులు సహకరించాలని ఆయన కోరారు. ఇతర వివరముల కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 9381181407,63 039 47240,80 74 55 09 53,96 522 72 266,9666 07 9593 నెంబర్లను సంప్రదించి తెలుసుకోవాలని ఆయన కోరారు.

# నేటి నుంచి రైతులకు జీలుగు విత్తనాల

- పంపిణీ మండల వ్యవసాయ శాఖ అధికారి శంకర్

**బూర్గంపహాడ్, జూన్ 14, ప్రభాతవార్త:**
బూర్గంపహాడ్ మండలం లోని రైతులకు నేటి నుంచి జైలుకు విత్తనాల పంపిణీ చేస్తున్నామని మండల వ్యవసాయ శాఖ అధికారి శంకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జీలుగు విత్తనాలు కావలసిన రైతులు తమ ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్ జీరాక్స్‌లతో మండలంలోని క్లస్టర్ల వారీగా సారపాక, మొరంపల్లి బంజర, బూర్గంపహాడ్ రైతు వేదికలకు హాజరై, వ్యవసాయ విస్తరణ అధికారులు ద్వారా ఆన్‌లైన్ నమోదు చేయించుకోవాలని సూచించారు. నమోదు అనంతరం ఇచ్చే కూపన్‌తో బూర్గంపహాడ్ సొసైటీ కార్యాలయంలో విత్తనాలు కొనుగోలు చేయవచ్చని తెలిపారు.30 కేజీల జీలుగు విత్తనాల సంచి ధరను రూ. 2452.50గా నిర్ణయించినట్లు వివరించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.